వైద్యకళాశాల భవనాలను త్వరగా పూర్తిచేయాలి : కలెక్టర్ నాగలక్ష్మి

విశాలాంధ్ర-విజయనగరం క్రైమ్: ప్రభుత్వ వైద్యకళాశాల భవనాలను త్వరగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ నాగలక్ష్మి ఆదేశించారు. స్థానిక ట్రైబల్ యూనివర్సిటీ సమీపంలో నిర్మాణంలో ఉన్న ప్రభుత్వ వైద్యకళాశాలను ఆమె గురువారం ఆకస్మికంగా సందర్శించారు. తరగతి గదులు, సెమినార్ హాలు, హాస్టల్ తదితర భవనాల నిర్మాణాన్ని, వాటి నాణ్యతను, ఇతర సదుపాయాల కల్పనను పరిశీలించారు. ఇప్పటివరకు జరిగిన ఖర్చు, చేసిన పనులు, బిల్లుల పరిస్థితి, సిమ్మెంట్, ఐరన్, ఇసుక సరఫరా, పనివారి సంఖ్య తదితర అంశాలపై కలెక్టర్ ఆరా తీశారు.ఎపి ఎంఎస్ఐడిసి అధికారులు ఆయా భవనాల పురోగతిని కలెక్టర్‌కు వివరించారు. తరగతి గదుల నిర్మాణం పూర్తి అయ్యిందని, విద్యుత్ వైరింగ్, ప్లంబింగ్, ఫ్లోరింగ్, వెలుపల గోడలకు ప్లాస్టింగ్ పనులు మాత్రమే మిగిలి ఉన్నాయని తెలిపారు. మరో రెండు నెలల్లో పనులను పూర్తి చేస్తామని చెప్పారు. కళాశాలకు నీటి సదుపాయం కోసం సంప్‌ట్యాంకును నిర్మించామని, తాత్కాలికంగా మున్సిపాల్టీ నుంచి రోజుకు సుమారు 35వేల లీటర్ల నీటిని ఇప్పించాలని అధికారులు కోరారు. మెడికల్ కాలేజీకి నీటి అవసరాలను శాశ్వతంగా కల్పించేందుకు చంపా వతి నదినుంచి పైప్‌లైన్ వేసేందుకు రూ.10 కోట్లు ఖర్చుతో ప్రతిపాదనలు సిద్ధంగా ఉన్నాయని వివరించారు. కలెక్టర్ నాగలక్ష్మి స్పందిస్తూ, మున్సిపాల్టీనుంచి తాత్కాలికంగా నీటిని ఇప్పించేందుకు వెంటనే సంబంధిత అధికారులతో చర్చిస్తానని చెప్పారు. శాశ్వత పరిష్కారానికి తనవంతు కృషిచేస్తానని హామీ ఇచ్చారు. భవన నిర్మాణ పనులను, రహదారిని వీలైనంత త్వరగా పూర్తి చేసి, ప్రారంభానికి సిద్ధం చేయాలని ఆదేశించారు. ఈ పర్యటనలో డిఆర్‌ఓ ఎం.గణపతి రావు, మెడికల్ కాలేజ్ ప్రిన్సిపాల్ పద్మలత, ఎపిఎంఎస్ఐడిసి సూపరింటిండెంట్ ఇంజనీర్ అంకమ్మ చౌదరి, ఇఇ సత్య ప్రభాకర్, విశాఖ ఎస్ఈ శివశంకర్, తహసీల్దార్ బి సిహెచ్. బంగార్రాజు, నాగార్జున కన్‌స్ట్రక్షన్స్ ప్రతినిధులు పాల్గొన్నారు.

జిల్లాలో పెద్ద పులుల సంచారంతో భయాందోళన

పెదఖండేపల్లి గ్రామ శివారున పెద్దపులి పాదముద్రలు గుర్తింపు

ఆందోళనలో రైతులు, ప్రజలు



విశాలాంధ్ర-శృంగవరపుకోట: ఎస్.కోట మండలం, పెదఖండేపల్లి గ్రామ శివారున పెద్దపులి పాదముద్రలను గురువారం గుర్తించి అటవీశాఖ అధికారులకు స్థానికులు సమాచారం అందించారు. ఈ సందర్భంగా పలువురు రైతులు, యువకులు మాట్లాడుతూ గ్రామంలోని డాక్టర్ సతీష్ రాజు పొలాల సమీపంలో గల గొంప అప్పారావు అనే రైతు కళ్ళం వద్ద పులి పాదముద్రలు ఉన్నాయన్నారు. పాదముద్ర ఎనిమిది అంగుళాలకు పైగా ఉందని, దీన్నిబట్టి పెద్దపులిగా అనుమానిస్తున్నామని వ్యాఖ్యానించారు. గతంలో కూడా ఇదే ప్రాంతంలో కళ్ళం పాకలో కట్టి ఉన్న ఆవు పెయ్యని సమీప మెట్టపైకి పులి ఈడ్చు కుంటూ పోయిందని, పెయ్యి ఆనవాళ్లు కూడా దొరకలేదని చెప్పారు. ఇక కొంతమంది ఎస్.కోట మండలం, కొత్తూరు-మల్లిపూడి రహదారిలో పులిజాడలు కనిపించాయని చెబుతున్నారు. దీంతో పెదఖండేపల్లి, కొత్తూరు తో పాటు పలు గ్రామాల ప్రజలు, రైతులు ఆందోళన చెందుతున్నారు. ప్రజలు, రైతులు అప్రమత్తంగా ఉండాలని ఎస్.కోట అటవీశాఖ అధికారులు, ఎంపీపీ ఎస్. సోమేశ్వరరావు, వైస్ ఎంపీపీ సుధారాజు మండల ప్రజలకు సూచించారు.

పులి ఆచూకీకై అటవీ శాఖధికారులు గాలింపు

వేపాడ: మండలంలోని చామలాపల్లి శివారు వెంకయ్యపాలెం గిరిజన గ్రామం సమీపంలో బుధవారం రాత్రి పులి దాడి చేసి మూడు మేకలను చంపేయగా మరో మూడు మేకలు తీవ్రంగా గాయ పరిచింది. ఈ విషయమై స్థానిక గిరిజనులు అటవీశాఖ అధికారులకు సమాచారం ఇవ్వడంతో స్పందించిన అటవీశాఖధికారులు గురువారం వెంకయ్యపాలెం గ్రామం విచ్చేసి పులి ఆచూకీకోసం గాలింపుచర్యలు చేపట్టారు. వెంకయ్య పాలెం బీట్ లోను మారిక రోడ్డు పరిసర ప్రాంతాలలోనూ అధికారులు పరిశీలన జరిపి పులి అడుగు జాడలను గుర్తించారు. అనంతరం పులి ఆచూకీకోసం అధికారులు సీసీ కెమెరాలను ఏర్పాటు చేసారు. ఈ సందర్భంగా వెంకయ్యపాలెం, పోతుబందిపాలెం,బొబ్రవలస గ్రామాలకు చెందిన గిరిజనులను పులిపట్ల అప్రమత్రంగా ఉండాలని చైతన్యపరిచారు. శుక్రవారం సాయంత్రంలోగా పులి ఆచూకీ తెలిసే అవకాశం ఉందని అటవీశాఖధికారులు వెల్లడించారు. పులి కోసం గాలించిన వారిలో ట్రైనింగ్ రేంజర్ శ్రీకాంత్, డి ఆర్ ఓ రవికుమార్, బీట్ అధికారులు రాంబాబు, రాజేశ్వరి, సూర్యనారాయణ, వాచర్ మల్లేశ్వరరావు తదితరులు పాల్గొనగా పోతు బందిపాలెం గిరిజనులు దేముళ్ళు తదితరులు సహకరించారు.

ఈవిఎం గోదాముల వద్ద పటిష్ట భద్రత ఏర్పాటు చేయాలి

విశాలాంధ్ర-నెల్లిమర్ల: ఈవిఎం గోదాముల వద్ద పటిష్టమైన భద్రతా ఏర్పాట్లు చేయాలని అధికారులను కలెక్టర్ నాగలక్ష్మి ఆదేశించారు. నెల్లిమర్లలో ఉన్న ఈవిఎం గొడౌన్లను ఆమె గురువారం తనిఖీ చేశారు. మొత్తం మూడు గోదాములను క్షుణ్ణంగా పరిశీలించారు. అక్కడి భద్రతా ఏర్పాట్లను సమీక్షించారు. భవనం పైభాగంలో అసంపూర్తిగా ఉన్న నిర్మాణ పనులను పూర్తిచేయాలని ఆదేశించారు. భవనంలోని సిసి కెమేరాలను మరమ్మతు చేయించి, వినియోగంలోకి తీసుకురావాలని సూచించారు. వేర్వేరు గోదాముల్లో ఉన్న ఈవిఎంలను ఒకే భవనంలోకి తరలించేందుకు ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ ఆదేశించారు. జిల్లా రెవెన్యూ అధికారి ఎం.గణపతిరావు, నెల్లిమర్ల తాశిల్దార్ రమణరాజు, ఎంపిడిఓ జి.గిరిబాల, మున్సిపల్ కమిషనర్ బాలాజీ ప్రసాద్, ఎలక్షన్ సెల్ సూపరింటిండెంట్ నీలకంఠరావు, ఇతర రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

నిరాశ లో నిరుద్యోగులు : కిమిడి నాగార్జున

విశాలాంధ్ర-చీపురుపల్లి : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర యువత తీవ్ర నిరాశ, నిస్పృహలతో ఉన్నారని విజయనగరం జిల్లా టిడిపి అధ్యక్షులు కిమిడి నాగార్జున అన్నారు. చీపురు పల్లిలో విలేకరులతో గురువారం ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా నాగార్జున మాట్లాడుతూ వైసీపీ అధినేత జగన్మోహన్ రెడ్డి ఎన్నికలలో గెలవడం కోసం ప్రతి సంవత్సరం జాబ్ క్యాలెండర్‌ను విడుదల చేస్తానని హామీ ఇచ్చి గెలిచినాక ఈ నాలుగు సంవత్సరాల్లో ఒక్క నోటిఫికేషన్ కూడా ఇవ్వకపోవడం వల్ల రాష్ట్రంలో ఉన్న యువత తీవ్ర నిరాశలో ఉన్నారని ఆవేదన వ్యక్తం చేశారు. భోగాపురం ఎయిర్‌పోర్ట్ అదాని డేటా సెంటర్, టీడీపీ హయాంలోనె ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు శంకుస్థాపన చేసినప్పటికీ, 2019 ఎన్నికల్లో గెలిచిన వైసిపి అధినేత జగన్మోహన్ రెడ్డి ఈ నాలుగు సంవత్సరాలలో వాటి పనులు పురోగతిపై రివ్యూ సమావేశం కూడా ఏర్పాటు చేయకపోవడం బాధాకరమన్నారు. ఇది గమనించిన జగన్ మోహన్ రెడ్డి అభివృద్ధి నినాదంతో మరల శంకుస్థాపనలు ప్రారంభించారు అని ఎద్దేవా చేశారు.

జగనన్నే మా భవిష్యత్ కి అనూహ్య స్పందన : ఎంపీపీ హైమావతి

విశాలాంధ్ర-గంట్యాడ: జగనన్నే మా భవిష్యత్తు కార్యక్రమానికి గంట్యాడ మండలంలో అనూహ్యమైన స్పందన లభించిందని గంట్యాడ ఎంపీపీ పీరుబండి హైమావతి అన్నారు గురువారము మండల పరిషత్ కార్యాలయ ఎంపీపీ చాంబర్లో విలేకరుల సమావేశం ఏర్పాటుచేశారు ఈ సమావేశంలో ఎంపీపీ మాట్లాడుతూ జగనన్నే మా భవిష్యత్తు కార్యక్రమంలో మండలంలో అన్ని గ్రామాలను శతశాతం పూర్తి చేయడం జరిగిందన్నారు. దీనిపై మంచి స్పందన వచ్చిందని గృహసారథులు సచివాలయ కన్వీనర్లు నాయకులతో కలసి ఇంటింటికి వెళ్లి సంక్షేమ పథకాల అమలపై ప్రజలు అభిప్రాయాన్ని తెలుసుకోగా ప్రభుత్వం పాలన విధానంలో విప్లవాత్మకమైన మార్పులు తీసుకువచ్చిందని అన్నారు. గతంలో ఎన్నడు లేని విధంగా సంక్షేమ పథకాలు ప్రజలకు అందుతున్నాయని ఆనందము వ్యక్తం చేశారని తెలిపారు ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు జైహింద్ కుమార్ పాల్గొన్నారు.

బాడంగి గ్రంథాలయంలో వేసవి శిక్షణ తరగతులు

విశాలాంధ్ర-తెర్లాం/బాడంగి: ఆంధ్రప్రదేశ్ పౌర గ్రంథాలయ శాఖ ఆదేశాలు మేరకు విజయనగరం జిల్లా గ్రంథాలయ సంస్థ ఆధీనంలో గల బాడంగి గ్రంథాలయంలో ఈ నెల 8 నుండి వచ్చే నెల11 వరకు 35 రోజుల పాటు సమ్మర్ క్యాంపు ను నిర్వహించడం జరుగుతుంది. ఉదయం 8 నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు ప్రతీరోజు బాడంగి గ్రంథాలయంలో సమ్మర్ క్యాంపులో భాగంగా పిల్లల అభివృద్ధికి అవసరమగు క్లాసులు నిర్వహించడం జరుగుతుంది. కార్యక్రమంలో స్పోకెన్ ఇంగ్లీష్, బుక్ రీడింగ్, మాథ్స్, కంప్యూటర్ బేసిక్స్, పిల్లలు సమాజంలో ఏవిధంగా నడుచుకోవాలి, ఏవిధంగా చదువుకోవాలి అనే అంశాలపైనే కాకుండా మానవత విలువలు గురించి ఇలా మొదలగు అంశాలు బోధించడం జరుగుతుంది అనీ కావున తల్లి దండ్రులు తమ పిల్లలను బాడంగి గ్రంథాలయానికి పంపించవలసిందిగా కోరుతూ మీ పిల్లల ఉన్నతమైన భవిష్యత్ కు బాటలు వేసేందుకు బాడంగి గ్రంథాలయం తన వంతు పాత్ర పోషించడానికి సిద్ధంగా ఉంది అని. మీరు చేయవలసింది ఒకటే మీ పిల్లలను గ్రంథాలయానికి పంపించి ఈ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని గ్రంథాలయాధికారి దుర్గా ప్రసాద్ తెలియజేశారు.

రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి మరొకరికి తీవ్రగాయాలు

మృతి చెందిన బోని సందీప్ (ఫైల్ ఫొటో)

విశాలాంధ్ర-జామి: మండలంలోని పాతభీమ సింగి జంక్షన్‌లో బుధవారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో ఒక యువకుడు అక్కడికక్కడే మృతి చెందగా, మరొకరికి తీవ్ర గాయాల య్యాయి. వివరాల్లోకి వెళితే జామి గ్రామంలోని ఎస్సీ కాలనీకి చెందిన బోని సందీప్(27) బుధవారం రాత్రి మోటార్ సైకిల్‌పై విజయనగరం వెళుతుండగా, భీమసింగి జంక్షన్‌లో పాన్ షాపు నిర్వహిస్తున్న ఈశ్వరరావు అనే వ్యక్తి అప్పుడు దుఖాణం మూసివేసి రోడ్డు దాటుతున్నాడు. ఈసమయంలో ఈశ్వరరావును మోటార్ సైకిల్‌తో సందీప్ ఢీకొని రోడ్డుపై పడిపో యాడు. తలకు బలమైన గాయమైంది. ఈ సంఘటన చూసిన స్థానికులు 108 వాహనానికి, పోలీసులకు సమాచార మందించారు. 108 వాహనం సిబ్బంది వచ్చిన అనంతరం సందీప్ అప్పటికే మృతి చెందినట్లుగా నిర్ధారించారు. ఈశ్వరరావుకు తలకు గాయాలు కావడంతో అతనిని విజయనగరం సర్వజన ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. మృతి చెందిన సందీప్ మృతదేహాన్ని ఎస్‌కోట సిహెచ్‌సికి తరలించారు. గాయ పడిన ఈశ్వరరావు కుమారుడు హరీష్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు జామి పోలీసులు కేసు నమోదు చేసారు.

సీతారాంపురంలో ప్రారంభమైన శ్రీమరిడిమాంబ ఉత్సవం

విశాలాంధ్ర-శృంగవరపుకోట : మండలంలోని సీతారాంపురం గ్రామంలో గురువారం సాయంత్రం గ్రామదేవత మరిడిమాంబ ఉత్సవాన్ని ఆలయ ధర్మకర్త, పంచాయతీ సర్పంచ్ మిడతాన చిన్నంనాయుడు సాంప్రదాయబద్ధంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన స్వగృహం నుంచి అమ్మవారి ఘటాలను మేళతాళాల నడుమ ఆలయానికి తీసుకెళ్లారు. అనంతరం అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. నేడు అమ్మవారి పండుగను ఘనంగా నిర్వహిస్తామని చిన్నంనాయుడు, గ్రామపెద్దలు తెలిపారు.

రాష్ట్ర అభివృద్ధి, సంక్షేమ పాలన పై అనూహ్య ప్రజాస్పందన

డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్రస్వామి

విశాలాంధ్ర-విజయనగరంటౌన్ : రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమ పాలన పట్ల ప్రజాస్పందన అనూహ్యంగా లభించడంతో గడపగడపకు మన ప్రభుత్వం దిగ్విజయంగా, నిరాటంకంగా కొనసాగుతుందని డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్రస్వామి అన్నారు. నగరంలోని 30వ డివిజన్ ధర్మపురి ప్రాంతంలో తొలిరోజు గడపగడప మన ప్రభుత్వం కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. జగన్ మోహన్ రెడ్డి అందిస్తున్న సంక్షేమ పథకాలను వివరిస్తూ ప్రజలలో చైతన్యం తీసుకువచ్చే ప్రయత్నం చేశారు. ప్రజల నుండి కూడా ప్రభుత్వం పై స్పందనను అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వ పాలన పట్ల, జగన్మోహన్ రెడ్డి నాయకత్వం పట్ల ప్రజలలో పూర్తి విశ్వాసం వెల్లి విరుస్తోందని ఆనందాన్ని వ్యక్తంచేశారు. ప్రతి లబ్దిదారులకు ఏ మేరకు ప్రభుత్వం నుండి లబ్ధి చేరిందో వివరించే బుక్లెట్లను అందజేస్తూ, కార్యక్రమం ఆసాంతం హుషారుగా సాగింది. ఆయన రాకను పురస్కరించుకుని స్థానిక వైసిపి నాయకులు, కార్యకర్తలు ఘనంగా స్వాగతం పలికారు. గజమాలలతో సత్కరించారు. మహిళలు హారతులిచ్చి ఆశీర్వదించారు. ఈ సందర్భంగా జోనల్ ఇన్చార్జ్ బొద్దాన అప్పారావు, స్థానిక కార్పొరేటర్ పతివాడ గణపతిరావు మాట్లాడుతూ తమ డివిజన్ పరిధిలో 2 కోట్ల రూపాయలతో వాటర్ ట్యాంక్ నిర్మాణాన్ని చేపట్టి ప్రజల దాహార్తిని తీర్చే బృహత్తర కార్యక్రమాన్ని డిప్యూటీ స్పీకర్ కలగట్ల వీరభద్రస్వామి నిర్వహిస్తున్నారన్నారు. మరలా ముఖ్యమంత్రిగా వైయస్ జగన్మోహన్ రెడ్డిని, శాననసభ్యులుగా కోలగట్ల వీరభద్ర స్వామిని గెలిపించాలని కోరారు. తమ డివిజన్ లో గడపగడపకు మన ప్రభుత్వం తొలిరోజు కార్యక్రమానికి డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్రస్వామి రావడం సంతోషంగా ఉందన్నారు. ప్రభుత్వం అందిస్తున్న పథకాల అమలుతీరును తెలుసుకోవడమే కాకుండా స్థానిక సమస్యల పైన ఆరా తీస్తూ వాటి పరిష్కారానికి అధిక ప్రాధాన్యత చూపుతున్నారన్నారు. ఇప్పటికే తమ డివిజన్లో అనేక అభివృద్ధి కార్యక్రమాలు కోలగట్ల నేతృత్వంలో పూర్తయ్యాయని అన్నారు. జగన్మోహన్ రెడ్డి పాలనపట్ల ,కోలగట్ల చేస్తున్న అభివృద్ధి పట్ల ప్రజలలో సంపూర్ణ విశ్వాసం వ్యక్తమవుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మేయర్ విజయలక్ష్మి, డిప్యూటీ మేయర్ రేవతి దేవి, సహాయ కమిషనర్ ప్రసాద్ రావు, జోనల్ ఇన్చార్జి మారెం బాల బ్రహ్మారెడ్డి, డివిజన్ ఇన్చార్జి పూసర్ల శ్రీనివాసరావు, మహిళా అధ్యక్షురాలు చందక ఆదిలక్ష్మి, యువజన అధ్యక్షుడు సువ్వాడ జయరాం తదితరులు పాల్గొన్నారు.

గంజాయి ఇతర మత్తు పదార్థాల అక్రమ రవాణా నియంత్రణపై స్పెషల్ డ్రైవ్

స్పెషల్ ఎన్ఫోర్స్మెంట్ బ్యూరో సీఐ జై భీమ్

విశాలాంధ్ర-బొబ్బిలి: స్పెషల్ ఎన్ఫో ర్స్మెంట్ బ్యూరో సిఐ ఆర్. జైభీమ్ ఆధ్వర్యంలో పట్టణం పాత బొబ్బిలి జంక్షన్ వద్ద పలు వాహన తనిఖీ లు విస్తృతంగా చేపట్టారు. ఈ సందర్భంగా స్పెషల్ ఎన్ఫోర్స్మెంట్ బ్యూరో సీఐ జై భీమ్ మాట్లాడుతూ ఎవరూ గంజాయి ఇతర డ్రగ్స్ లాంటి నిషేధిత పదార్థాలు అక్రమ రవాణాకు పాల్పడితే అటువంటి వ్యక్తులపై కఠినమైన చట్టపర చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. మత్తు పదార్థాలు అక్రమ రవాణా కాకుండా నిరోదించేందుకు ప్రతీ వాహనాల్ని క్షుణ్ణంగా తనిఖీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఇటువంటి తనిఖీ లకు వాహన దారులందరు స్పెషల్ ఎన్ఫోర్స్మెంట్ బ్యూరో డిపార్ట్మెంట్ వారికి తనిఖీ లో సహకరించాలని మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని సీ.ఐ. జైభీమ్ కోరారు.

పేదల ముఖంలో చిరునవ్వు చూడాలన్నదే వైసిపీ ధ్యేయం

డిప్యూటీ సీఎం రాజన్నదొర

విశాలాంధ్ర-మెంటాడ:వైసిపి ప్రభుత్వం రాజకీయ పార్టీలతో సంబంధం లేకుండా కుల మతాలకు అతీతంగా ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రతి ఒక్కరికి అందాలని ప్రతి పేదవాని ముఖంలో చిరునవ్వు చూడాలన్నదే వైసీపీ ప్రభుత్వం ఉద్దేశమని డిప్యూటీ సీఎం గిరిజన శాఖ మాత్యులు పీడిక రాజన్న దొర అన్నారు. మండలంలోని జక్కువ పంచాయితీలో రెండవ రోజు గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భముగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ప్రవేశపెట్టిన అన్ని సంక్షేమ పథకాలు అర్హులైన వారికి అందుతున్నాయా లేదా అని ఇంటింటికి వెళ్లి నేరుగా అడిగి తెలుసుకుంటున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ రెడ్డి సన్యాసినాయుడు వైస్ ఎంపీపీ సారికి ఈశ్వరరావు, సర్పంచ్ లచ్చిరెడ్డి సత్యవతి, ఎంపీటీసీ కర్రి సంధ్య, జడ్పిటిసి ప్రతినిధి లెంక రత్నకర్ నాయుడు, తహసిల్దార్ ఆది బాబు, ఎంపీడీవో త్రివిక్రమరావు, హౌసింగ్ ఏఈ దేవిడ్ రాజు,ఏపిఎం దేవుడు బాబు, ఎంపీటీసీలు గ్రామ సర్పంచులు కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

నాడు-నేడు పనులపై ఐటీడీఏ పీవో అసంతృప్తి

నలుగురు సచివాల సిబ్బంది కి షోకాజ్ నోటీసులు

విశాలాంధ్ర-సీతంపేట: సీతంపేట మండలంలో గల పాఠశాలలకు వేసవి సెలవులు సమయంలోనే నాడు నేడు పనులను పూర్తి స్థాయిలో జరగకపోవడంపై ఐటిడిఎ పీవో కల్పన కుమారి అసంతృప్తి వ్యక్తం చేశారు. గురువారం దేవనాపురం ఎంపీపీ పాఠశాలను పీవో పరిశీలించారు. ఈ సంధర్బంగా నాడు నేడు పనులు ఎందుకు జరగట్లేదు అని పీవో ప్రశ్నించారు. ఇంజనీరింగ్ అసిస్టెంట్, వెల్ఫేర్ అండ్ ఎడ్యుకేషన్ అసిస్టెంట్, పాఠశాల టీచర్ ఎందుకు పర్యవేక్షణ చేయట్లేదు అని అడిగారు. వారి వద్ద నుండి సమాధానం లేకపోవడంతో ముగ్గురికి షోకాజ్ నోటీస్ ఇస్తున్నట్లు తెలిపారు. అదే విధంగా దేవనాపురం అంగన్వాడీ సెంటర్ ను పరిశీలించారు. అంగన్వాడీ కార్యకర్త పని వేళలు సక్రమంగా పాటించట్లేదని, మెనూ ప్రకారం భోజనం ఎందుకు పెట్టట్లేదని మహిళా పోలీస్ ని అడిగారు. పర్యవేక్షణ ఎందుకు చెయ్యట్లేదా అని అడిగారు. దీనిపై మహిళా పోలీసుకు కూడా షోకాజ్ నోటీసు ఇస్తున్నట్లు పీవో తెలిపారు. అంగన్వాడీ సెంటర్ పై విచారణ జరిపి నివేదిక సమర్పించాలని సూపర్ వైజర్ కు ఆదేశించారు.అనంతరం జగతిపల్లి వ్యూ పాయింట్ ను పరుశీలించారు. పనులు ప్రారంభం కోసం సంబంధిత అధికారులతో మాట్లాడారు. ఐటిడిఎ పరిధిలో ఉన్న ముక్కిడిపోలమ్మ వీడివీకే కేంద్రాన్ని పరిశీలించారు. కేంద్రంలో తయారుచేస్తున్న చీపుర్లు, జీడీ ప్రాసెసింగ్ యూనిట్, బిస్కట్ల తయారీ, అగర్ బత్తీల తయారీ విధానాలను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఈఈ జి మురళి, డీఈ కృష్ణ కుమార్, ఏఈ శ్రీవిద్య, వైకేపీ ఏపీడీ ఆర్.వి.రమణ, ఇతర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ ఆశయ సాధనకు అనుగుణంగా పనిచేయాలి

ఎమ్మెల్యే అలజంగి జోగారావు

విశాలాంధ్ర-పార్వతీపురం టౌన్: ప్రభుత్వ ఆశయ సాధనకు అనుగుణంగా వాలంటీర్లు పనిచేయాలని ఎమ్మెల్యే అలజంగి జోగారావు అన్నారు. పార్వతీపురం మండలం పరిధిలో గల వివిధ గ్రమ పంచాయతీలలో ఇటీవల ఖాళీ కాబడిన వాలంటీర్ల స్థానాలకు మండల ఎంపిడిఓ చే భర్తీ చేయగా గురువారం క్యాంప్ కార్యాలయంలో నూతనంగా నియామకం అయిన నర్సిపురం, వేంకంపేట లక్ష్మీనారాయణపురం గ్రామాలకు చెందిన వాలంటీర్లుకు నియామకపత్రాలు అందచేసి వారి క్లష్టర్ల పరిధిలో గల 50 కుటుంబాలకు అందుబాటులో ఉంటూ ప్రభుత్వ సంక్షేమ పథకాలు వారికి అందేలా మీరంతా కృషి చేయాలని, ప్రభుత్వ ఆశయ సాధనకు అనుగుణంగా పనిచేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఇంచార్జీ ఎంపిడిఓ కే విజయలక్ష్మి, మండల ప్రజా ప్రతినిధులు, ఆయా గ్రామాల సర్పంచ్లు, ఎంపీటీసీలు, వైకాపా సీనియర్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

30 గ్రామపంచాయతీలో క్రాసకోర్సు ప్రోగ్రాం పూర్తి

విశాలాంధ్ర-సీతానగరం: మండలంలోని గత నెల 1నుండి ప్రారంభమైన క్రాస్ కోర్సు ప్రోగ్రాం ద్వారా 30 గ్రామ పంచాయతీలో బోర్లను మరమ్మత్తులు చేసి బాగుచేయటం జరిగిందని ఎంపిడిఓ ప్రసాద్, ఆర్‌డబ్ల్యుఎస్ జేఈ పవన్ కుమార్ లు తెలిపారు. వేసవి ఎద్దడి నివారణకు ముందస్తు చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. బూర్జ, నిడగల్లు, బల్ల కృష్ణాపురం, బగ్గందొరవలస, దయానిధిపురం గ్రామ పంచాయతీలో చేయాల్సి ఉందన్నారు. గురువారం రంగమ్మపేట తదితర గ్రామాల్లో చేశామని తెలిపారు. ఈకార్యక్రమంలో సర్పంచ్ భాస్కరరావు సెక్రటరీ రోహిణితోపాటు, బోర్ మెకానిక్‌లు సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

విశాఖ స్టీల్‌ప్లాంట్ ప్రైవేటుపరం ఆపాలి...

స్టీల్‌ప్లాంట్ పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో రాస్తారోకో

విశాలాంధ్ర-బెలగాం : కేంద్ర ప్రభుత్వం తన నిర్ణయం విరమించుకునే వరకు స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా పోరాటం కొనసాగుతుందని సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి యమ్మల మన్మధరావు అన్నారు. ఈమేరకు గురువారం స్థానిక రైతు బజార్ కూడలి వద్ద స్టీల్‌ప్లాంట్ పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా మన్మధరావు మాట్లాడుతూ రాష్ట్ర ప్రజలంతా వ్యతిరేకిస్తున్నా విశాఖ స్టీల్‌ప్లాంట్ ను అమ్ముతామని కేంద్ర బిజెపి ప్రభుత్వం ఈ అహంకారంతో ఆంధ్రప్రదేశ్ ప్రజల ఆత్మగౌరవాన్ని దెబ్బతీసిందన్నారు. రాష్ట్ర విభజన చట్టంలోని ఏ ఒక్క అంశాన్ని కేంద్ర బిజెపి ప్రభుత్వం అమలు చేయలేదని, కార్మిక చట్టాలను నీరుగార్చి లేబర్ కోడ్లుగా మార్చిందని, రైతాంగ వ్యతిరేక మూడు నల్ల చట్టాలను చరిత్రలో ఎన్నడూ జరగనిపోరాటం నడిపి రైతాంగం రద్దు చేయించారన్నారు. రైతులకు గిట్టుబాటు ధర ఇచ్చేవరకు తమ పోరాటాన్ని కొనసాగిస్తామని ప్రకటించారని, కార్మికవర్గం ఐక్యంగా పోరాడితే బిజెపి అనుసరి స్తున్న కార్మిక వ్యతిరేక విధానాలను తిప్పికొట్టగలమని అన్నారు. ఇప్పటి వరకు ఒక్క శాతం వాటా కూడా విశాఖ స్టీల్ వాటాలు అమ్మడం చేతగాని ప్రభుత్వం ఒకేసారి వందశాతం వాటాలు అమ్మాలని కుట్ర చేసిందన్నారు. 'పోస్కో' తో జాయింట్ వెంచర్ ప్రక్కన పెట్టి వ్యూహాత్మక అమ్మకాన్ని కేంద్రం ముందుకు తెచ్చిందన్నారు. 'పోస్కో' పై పోరాడు తున్న కార్మికుల గుండె మంటలు బిజెపిని దహిస్తున్నా యన్నారు. అడు గడుగునా దీక్ష, పట్టుదలతో సాగిన సమరశీల పోరాటమిదని అన్నారు. సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ నాయకులు బొత్స నర్సింగరావు మాట్లాడుతూ విశాఖ ఉక్కు ప్రైవేటీకరణ వ్యతిరేక పోరాటం అంటే కేంద్ర ప్రభుత్వంతో ఢీ కొట్టడమేనని, కేంద్ర ప్రభుత్వ ప్రైవేటీకరణ విధానాన్ని సవాల్ చేసి ఎదర్కోవడానికి యావత్తు ప్రజానీకం ముందుందన్నారు. విశాఖ ఉక్కు కర్మాగారం ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా విశాఖ నగర కేంద్రంగా 2021 మార్చి రెండవ తేదీ నుండి రిలే నిరాహరదీక్షలు నేటికీ కొనసాగుతున్నా రాష్ట్ర ప్రభుత్వానికి కనీసం చీమ కుట్టినట్లు కూడా లేదన్నారు. వచ్చే ఎన్నికల్లో ఓటు హక్కు అనే ఆయుధంతో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు తగిన గుణపాఠం చెప్తామన్నారు. ఈ కార్యక్రమంలో స్టీల్ ప్లాంట్ పరిరక్షణ కమిటీ నాయకులు సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి రెడ్డి వేణు, సిపిఐ ఎంఎల్ లిబరేషన్ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పి. సంగం, సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ నాయకురాలు పి. రమణి, సిటూ కోశాధికారి గొర్లి వెంకటరమణ, శ్రామిక మహిళ నాయకురాలు వి. ఇందిరా, పట్టణ సిఐటియు నాయకులు బి. సూరిబాబు, అవినాష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

రామాలయ నిర్మాణానికి భూమి పూజ



విశాలాంధ్ర-కురుపాం : మండల కేంద్రంలో గల శివన్నపేట గ్రామంలో రామ మందిర నిర్మాణానికి గురువారం మేజర్ పంచాయతీ సర్పంచ్ జి. సుజాత, ఉప సర్పంచ్ షేక్ ఆదిల్, గ్రామ పెద్దలు భూమి పూజ చేశారు. ఈ రామాలయ నిర్మాణానికి ముందుగా తూరుబిల్లి ఆనందరావు అనే దాత ఐదు లక్షల రూపాయలు విరాళం ప్రకటించాడు. ఈ సందర్భంగా నిర్మాణ కమిటీ సభ్యులు మాట్లాడుతూ సుమారు 60 లక్షలు రూపాయలు నిధులతో నిర్మాణ పనులు చేపడుతున్నామని దాతలు ఎవరైనా ఉంటే నిర్మాణానికి సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు అందవరపు కోటేశ్వరరావు, బరాటం గుంపు స్వామి, వైసీపీ జిల్లా గ్రీవెన్స్ అధ్యక్షులు శెట్టి నాగేశ్వరరావు, కళింగ వైశ్య కార్పొరేషన్ డైరెక్టర్ కె సురేష్ కుమార్, స్థానిక ఎంపిటిసి వి. బంగారు నాయుడు , పిఎసిఎస్ అధ్యక్షులు కె. గౌరీ శంకర్రావు, శివన్నపేట గ్రామ పెద్దలు యువత పాల్గొన్నారు.

పార్వతీపురంకు బైపాస్ మంజూరు చేయాలి: కలెక్టర్



విశాలాంధ్ర-పార్వతీపురం: పార్వతీపురం పట్టణానికి బై పాస్ రహదారి మంజూరు చేయాలని జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ కోరారు. పార్వతీపురం మన్యం జిల్లా ప్రధాన కేంద్రానికి బై పాస్, జాతీయ రహదారితో అనుసంధానం అవసరమని జిల్లా కలెక్టర్ అన్నారు. జిల్లా కలెక్టర్లతో రాష్ట్రప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డా. కె.ఎస్.జవహర్ రెడ్డి రీసర్వే, జాతీయ రహదారులకు భూసేకరణ, వ్యవసాయం, ఉద్యానవనాలు, గృహ నిర్మాణం, పంచాయతీరాజ్ శాఖలప్రగతిని గురువారం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పార్వతీపురం పట్టణానికి బై పాస్ రహదారి మంజూరు చేయాలన్నారు. పట్టణం గుండా ఒడిషా రాష్ట్రం రాయగడ ఇతర ప్రాంతాలకు భారీ వాహనాలు వెళుతున్నాయని, తద్వారా రద్దీ ఎక్కువగా ఉందని ఆయన వివరించారు. వంద కిలో మీటర్ల నిడివి గల చిలకపాలెం (ఎన్.హెచ్ 16) - రామభద్రాపురం (ఎన్.హెచ్26)-పార్వతీపురం-రాయగడ (ఎన్.హెచ్ 326) రహదారి., ఆముదాల వలస, పాలకొండ, వీరఘట్టం, కూనేరు మీదుగా రాయగడను కలిపే 145 కిలో మీటర్ల కళింగపట్నం-శ్రీకాకుళం-పార్వతీపురం (సి.ఎస్.పి రోడ్) రహదారి పార్వతీపురం గుండావెళుతుందని, వీటిని అభివృద్ధి చేయడం ద్వారా జిల్లా ప్రధాన కేంద్రానికి మెరుగైన అనుసంధానం జరిగి ప్రాంత అభివృద్ధికి దోహదం చేస్తుందని ఆయన పేర్కొన్నారు. అదేవిధంగా జిల్లా గుండా వెళుతున్న విశాఖ- రాయపూర్ గ్రీన్ ఫీల్డ్ జాతీయ రహదారిని అరకు, పాడేరు జాతీయ రహదారిని కలుపుతూ జాతీయ రహదారి 16తో అనుసంధానం చేసి ఈస్ట్ కోస్టు కారిడార్ గా ఏర్పాటు చేయాలని ఆయన కోరారు. ఈ మేరకు అన్నింటికి ప్రతిపాదనలు సమర్పించామని వివరించారు. వీటిపై చర్యలు చేపట్టాలని రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జాతీయ రహదారుల చీఫ్ ఇంజనీర్ ను ఆదేశించారు. ప్రాధాన్యతా భవనాలను త్వరగా పూర్తి చేయుటకు జిల్లాకు ప్రాధాన్యతను ఇచ్చి సిమెంట్ సరఫరా చేయాలన్నారు. జూన్ నుండి వర్షాలు ప్రారంభం అవుతుందని, అప్పటికి పూర్తిచేయాల్సిన అవసరం ఉందని ఆయన పేర్కొన్నారు. ఈవీడియో కాన్ఫరెన్స్ లో సంయుక్త కలెక్ట సి. విష్ణు చరణ్, జిల్లా రెవిన్యూ అధికారి జె. వెంకటరావు, డిఆర్‌డిఏ పీడీ పి.కిరణ్‌కుమార్, జిల్లా పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ అధికారి డా.ఎం.వి.ఆర్.కృష్ణాజి, జిల్లా ఆర్.డబ్ల్యు.ఎస్ ఇంజినీరింగ్ అధికారి ఓ. ప్రభాకర రావు, గృహ నిర్మాణ సంస్థ ప్రాజెక్ట్ డైరెక్టర్ పి.రఘురాం, జిల్లా నీటి యాజమాన్య సంస్థ ప్రాజెక్ట్ డైరెక్టర్ కె. రామ చంద్ర రావు, జిల్లా వ్యవసాయ అధికారి కె. రాబర్ట్ పాల్, జిల్లా పశుసంవర్ధక అధికారి ఏ. ఈశ్వర రావు, జిల్లా గ్రామ పంచాయతీ అధికారి బలివాడ సత్యనారాయణ, జిల్లా మత్స్య శాఖ అధికారి వి. తిరుపతయ్య, జిల్లా సహకార అధికారి సన్యాసి నాయుడు, జిల్లా సర్వే సెటిల్మెంట్ అధికారి కె. రాజ కుమార్, జిల్లా కలెక్టర్ కార్యాలయ సూపరింటెడెంట్లు శ్రీరామ మూర్తి, రవి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

ఫ్లైఓవర్ శిలా ఫలకంను ఢీకొన్న లారీ

విశాలాంధ్ర- సీతా నగరం: స్థానిక హనుమాన్ కూడలి వద్ద, పోలీస్ స్టేషనుకు ఎదుట రాష్ట్రీయ రహదారిపై గల ఫ్లైవర్ ఆర్ అండ్ బి వంతెన ప్రారంభోత్సన సంద ర్భంగా ఏర్పాటుచేసిన శిలాపలకాన్ని గురువారం సాయంత్రం ఉన్నతపాఠశాల వైపు వెళ్ళే లారీఢీకొందని తెలిసింది. దీంతో శిలాపలకం సగబాగం ముక్కలుగా క్రింద పడిపోయింది. టిడిపి ప్రభుత్వ సమయంలో అప్పటికేంద్ర మంత్రి అశోక్ గజపతి రాజు, రాష్ట్ర మంత్రులు,ఉన్నతాధికారులు ఈశిలాఫలకం వద్దనే వంతెనప్రారంభం చేశారు. అటువంటి శిలాఫలకంకు ఢీకొన్న వాహనాన్ని అధికారులు గుర్తించి, స్పందించి తక్షణమే శిలాఫలకాన్ని పునరుద్దరణ చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

ఎన్‌ఆర్‌సి, ఎస్‌ఎన్‌సియు లను సందర్శించిన డిఐఒ

విశాలాంధ్ర - బెలగాం : జిల్లా కేంద్ర ఆసుపత్రిలో ఉన్న ఎన్. ఆర్.సి (పోషకాహార పునరావాస కేంద్రం) కేంద్రం, ఎస్ఎన్ సియు (నవజాత శిశువు అత్యవసర వైద్య సేవల విభాగం) లను గురువారం జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి (డిఐఒ) డా. టి. జగన్మోహనరావు సందర్శించారు. ఈ మేరకు ఆయన ఎన్.ఆర్.సిలో అడ్మిట్ అయిన పిల్లల ఆరోగ్య వివరాల రికార్డులను పరిశీలించారు. రోజువారీ పిల్లలకు ఇస్తున్న పోషకాహార మెనూను పరిశీలించారు. పిల్లల తల్లులతో మాట్లాడి అందుతున్న వైద్య సేవలపై అడిగి తెలుసుకున్నారు. అడ్మిట్ అయిన నుండి ప్రస్తుతానికి పిల్లల ఆరోగ్యం ఏ మేరకు మెరుగు పడిందో పరిశీలించారు. ప్రతి నెలా నివేదికలను అందజేయాలని సిబ్బందికి సూచించారు. అనంతరం ఆయన ఎస్ఎన్ సియులో నవజాతశిశువుల చికిత్సకు సంబందించిన రికార్డులను పరిశీలించి, కారణమైన అనారోగ్య లక్షణాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నవజాత శిశువుల్లో శ్వాసకోశ వ్యాధులు, బరువు తక్కువతో జన్మించిన శిశువులు, కామెర్లు, ముందస్తుగా ప్రసవం జరిగినవి మొదలగునవి గుర్తిస్తే వెంటనే వైద్య సిబ్బంది ఎస్ఎన్ సియుకి రిఫర్ చేయాలని, అదేవిధంగా పోషకాహారలోపం, బరువు తక్కువ పిల్లలను గుర్తిస్తే ఎన్ఆర్ సి కేంద్రాలకు రిఫర్ చేయాలని సూచనలు చేశారు. ఇందుకు సంబంధించి అంగన్వాడీ కేంద్రాలను వైద్యాధికారులు, సిబ్బంది సందర్శించి పై కారణాలను గుర్తిస్తే ఎన్ ఆర్ సి కేంద్రాలకు, అదేవిధంగా నవజాత శిశువుల గృహ సందర్శనకు తరచుగా చేస్తూ పై చెప్పబడిన అనారోగ్య లక్షణాలు గుర్తించిన వెంటనే ఎస్ఎన్ సియులకు రిఫర్ చేయాలని ఎప్పటికప్పుడు సూచనలిస్తూ పర్యవేక్షణ చేయడం జరుగుతుందని అన్నారు. ఆయన వెంట సూపర్ వైజర్ జయగౌడ్ ఉన్నారు.

బాధ్యతలు విస్మరిస్తున్నారు : లోక్‌సత్తా పార్టీ

విశాలాంధ్ర-విజయనగరం క్రైమ్: జిల్లా అధికారులు, మంత్రులు, ఎమ్మెల్యేలు తమ గురు తర బాధ్యతలు విస్మరించి కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని లోక్ సత్తాపార్టీ జిల్లా కార్యదర్శి అల్లంశెట్టి నాగభూషణం ఆరోపించారు. గురువారం పార్టీ జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ దేశం గర్వించదగ్గ అంతర్జాతీయ గ్రీన్ ఫీల్డ్ విమానాశ్రయం కి ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి భోగాపురం లో శంకుస్థాపన చేస్తుంటే అన్నీ రాజకీపార్టీలను, మాజీ మంత్రులను, మాజీ ఎమ్మెల్యేలని పిలిచి గౌరవించాలన్న ఆలోచన పెద్దలకి లేకపోవడం తమకు ఆవేదన కలిగించిందని, ఈ తరహా సంస్కృతి మన జిల్లాకి మంచిది కాదన్నారు. భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయం భూసేకరణ సమయంలో జరిగిన ఆందోళన లో ప్రభుత్వం కి, రైతులకి మధ్యగా లోక్‌సత్తా పార్టీ అనేకసార్లు స్పందించి పనిచేసిందని, రైతుల సమస్యలపై అప్పటి ముఖ్యమంత్రి చంద్రబాబు దృష్టికి తమ పార్టీ తీసుకు వెళ్లిందని, ముఖ్యమంత్రి శంకు స్థాపన చేసిన నియోజకవర్గంలో ఎక్కువసార్లు ఎమ్మెల్యేగా ఎన్నికయిన పతివాడ నారాయణ స్వామి నాయుడు ఉన్నారని,తారక రామతీర్థ సాగరం సృష్టికర్త ఆయనే నని, విమానాశ్రయం కోసం కృషి చేసిన కేంద్ర పౌర విమానయాన శాఖ మాజీ మంత్రి అశోక్ గజపతిరాజు ఇక్కడే ఉన్నారని, వారు వచ్చినా రాకపోయినా వారిని ఆహ్వానించాల్సిన బాధ్యత జిల్లా అధికారులు మంత్రులపై ఉందని తెలిపారు. సమావేశంలో పార్టీ నాయకులు పొలుపర్తి అప్పారావు, నగర కార్యదర్శి పి.ఎల్. ఎన్.రాజు, శిమ్మ శ్రీను, పిల్లా అదీశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

రైలు నుంచి జారిపడి హోంగార్డు మృతి

విశాలాంధ్ర-విజయనగరం క్రైమ్: తెలంగాణ రాష్ట్రం హైదరాబాదులో హోంగార్డుగా పనిచేస్తున్న మజ్జి గోవిందరావు(43) గురువారం తెల్లవారుజామున బీసీ కాలనీ మహిళా ప్రాంగణం సమీపంలో రైలు నుంచి జారిపడి మృతి చెందాడు. శ్రీకాకుళం జిల్లా అన్నం పేట కాపు వీధికి చెందిన గోవిందరావు తెలంగాణ రాష్ట్రంలో హోంగార్డుగా పని చేస్తున్నాడు. శ్రీకాకుళంలో బంధువుల వివాహ వేడుకలో పాల్గొనేందుకు బయలుదేరిన గోవిందరావు ప్రమాదవశాత్తు రైలు నుంచి జారి పడటంతో మృతి చెందాడు. మృతునికి భార్య పావని, ఇద్దరు పిల్లలు ఉన్నారు. మృతుడి జేబులో దొరికిన ఆధార్ కార్డు ఆధారంగా జిఆర్పిఎఫ్ పోలీసులు కుటుంబ సభ్యులకు సమాచారాన్ని అందజేశారు. జిఆర్పిఎఫ్ ఎస్ఐ రవివర్మ కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

రెజ్లింగ్ క్రీడాకారులకు మద్ధతుగా పోరాటం

ఆప్ జిల్లా కన్వీనర్ దయానంద్

విశాలాంధ్ర-విజయనగరం క్రైమ్: దేశానికి అంతర్జాతీయ స్థాయిలో పతకాలు సాధించి భారత ఖ్యాతిని పెంచిన మహిళా రెజ్లింగ్ క్రీడాకా రులకు మద్దతుగా ఆమ్ ఆద్మీ పార్టీ పోరాటం చేస్తుందని ఆ పార్టీ జిల్లా కన్వీనర్ కె.దయానంద్ తెలిపారు. రెజ్లింగ్ ఫెడరేషన్ అధ్యక్షుడు బ్రిజ్ భూషణ్ పై చట్టపరంగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ గురువారం కన్యాకాపరమేశ్వరి ఆలయం వద్ద గాంధీ విగ్రహం ముందు ప్లకార్డులతో ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా దయానంద్ మాట్లాడుతూ లైంగిక వేధింపులపై ఫిర్యాదు చేసి నాలుగు నెలలు అయినా నేటికీ బ్రిజ్ భూషణ్ పై నేటికీ ఎటువంటి చర్యలు తీసుకోలేదని, బీజేపీ కి చెందిన ఎంపీ కావడం వల్లనే కాలయాపన చేస్తున్నారని ఆరోపించారు. " భేటీ బచావో -భేటీ పడావో " కార్యక్రమానికి బ్రాండ్ అంబాసిడర్ గా వున్న సాక్షి మాలిక్ తో సహా ఏడుగురుపై లైంగిక దాడికి పాల్పడడం, అందులో ఒకరు మైనర్ ఉండడం బాధాకరమని అన్నారు. మోదీ పాలనలో అన్ని వర్గాల వారు ఇబ్బందులు ఎదు ర్కొంటున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్.కోట కన్వీనర్ పూసపాటి ప్రతాప్ వర్మ, రాజాం కన్వీనర్ పైల రమేష్ రాజు, పి. సురేష్ కుమార్, బి. శ్రీనివాస్, తిప్పాన కోటేశ్వరరావు, రఘుమండ శ్రీను, కిలాని శ్రీను, ప్రసాద్, రాజు, నాయుడు పాల్గొన్నారు.

ఉచిత వేసవి క్రీడా శిక్షణ శిబిరం

విశాలాంధ్ర-చీపురుపల్లి : ఉచిత వేసవి క్రీడా శిక్షణ శిబిర ప్రారంభోత్సవ కార్యక్రమంలో విజయనగరం జిల్లా వైసీపీ యువజన నాయకులు బెల్లాన వంశీకృష్ణ గురువారం చీపురుపల్లి బాయ్స్ హైస్కూల్ లో ఉచిత వేసవి క్రీడాశిక్షణ శిబిర ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్నారు. బెల్లాన వంశీకృష్ణ తో పాటూ చీపురుపల్లి మండల వైసీపీ నాయకులు ఇప్పిలి అనంతం, మండల పార్టీ అధ్యక్షులు వలిరెడ్డి శ్రీనువాస నాయుడు, చీపురుపల్లి సర్పంచ్ ప్రతినిధి మంగళగిరి శ్రీనువాసరావు జిల్లా టెలికాం బోర్డ్ సభ్యులు ఇప్పిలి తిరుమల, ఎంపీటీసీ కోసిరెడ్డి రమణ, పార్టీ నాయకులు మహంతి వేణు, కోరుకొండ దాలయ్య క్రీడా అధ్యాపకులు తదితరులు పాల్గొన్నారు.

దేవాలయ నిర్మాణ పనులు త్వరితగతిన పూర్తి చేయాలి

విశాలాంధ్ర-పార్వతీపురంటౌన్: నియోజకవర్గం లో చేపడుతున్న దేవాలయాల నిర్మాణం పనులను త్వరితగతిన పూర్తిచేసేలా చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే అలజంగి జోగారావు జిల్లా దేవాదాయ అసిస్టెంట్ కమిషనర్ డివివి సురేష్‌కు సూచించారు. నూతనంగా ఉద్యోగ బాధ్యతలు చేపట్టిన అసిస్టెంట్ కమిషనర్ సురేష్ మర్యాద పూర్వకంగా గురువారం కార్యాలయంలో ఎమ్మెల్యేను కలిశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నియోజకవర్గ పరిధిలో చేపట్టిన పలు దేవాలయాల నిర్మాణం పనుల పురోగతిపై ఆరాతీస్తూ త్వరితగతిన వాటి నిర్మాణం పూర్తి చేశాల చర్యలు తీసుకోవాలని కోరారు.

సైకో ముఖ్యమంత్రి వచ్చాక నిరుద్యోగ సమస్య పెరిగింది

మాజీ మంత్రి కొండ్రు మురళీ

విశాలాంధ్ర-విజయనగరం క్రైమ్: సైకో ముఖ్యమంత్రి అధికారంలోకి వచ్చాక దేశంలో ఎక్కడా లేనంతగా రాష్ట్రంలో నిరుద్యోగ సమస్య పెరిగిందని మాజీ మంత్రి కోండ్రు మురళి మండిపడ్డారు. అశోక్ బంగ్లాలో గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎయిర్పోర్ట్ శంకుస్థాపన సందర్భంగా ముఖ్యమంత్రి ఉత్తరాంధ్రలో నిరుద్యోగ సమస్య లేకుండా చేస్తామని చెప్పడం హాస్యాస్పదంగా ఉందని అన్నారు. జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి కాకముందు 2.3 లక్షల ఉద్యోగాలు ఖాళీగా ఉన్న అప్పటి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు భర్తీ చేయడం లేదని విస్తృతమైన ప్రచారం చేసిన జగన్మోహన్ రెడ్డి నీవు అధికారంలోకి వచ్చి నాలుగేళ్లు పూర్తయిన ఒక్క గ్రూప్ 1,2,4 ఉద్యోగాలను భర్తీ చేశారాని ప్రశ్నించారు. తన సొంత ఎజెండాతో రూపొందించిన సచివాలయ ఉద్యోగాలు తప్ప పోలీస్, ఉపాధ్యాయ ఉద్యోగాలు సైతం భర్తీ చేయలేదని, తాను అధికారంలోకి వస్తే ప్రతి ఏడాది జాబ్ క్యాలెండర్ ప్రకటిస్తామని చెప్పిన ఈ జగన్మోహన్ రెడ్డి అధికారంలోకి వచ్చి నాలుగేళ్లలో నిరుద్యోగుల జీవితాలతో ఆడుకున్నారని విమర్శించారు. ఈ ప్రభుత్వ పాలనంత అవినీతిమయమని, ఏ పనిచేయాలన్నా, సీఎం కలవాలన్న లంచాలు ఇవ్వాల్సిం దేనని ఆరోపించారు. పెట్టుబడిదారులు రాష్ట్రంలో పరిశ్రమలు స్థాపించేందుకు భయ పడుతున్నారని, రాష్ట్రంలో పాలన అస్తవ్యస్తంగా ఉందని పారిశ్రామికవేత్తలు ఆందోళన చెందుతున్నారని స్పష్టం చేశారు. నిరుద్యోగ సమస్య ను పక్కన పెడితే కనీసం విద్యార్థులకు డిగ్రీ పట్టాలు ఇచ్చే పరిస్థితుల్లో కూడా రాష్ట్ర ప్రభుత్వం లేదని ఎద్దేవా చేశారు. విద్యార్థులకు ఫీజు రియంబర్స్మెంట్, షిప్పులు ఇవ్వకపోవడం వల విద్యార్థులు ఉన్నత విద్యను అభ్యసించలేక పోతున్నారని అన్నారు. ఈ ముఖ్యమంత్రి తీరువలన రాష్ట్రంలో ఉన్న డిగ్రీ, పరిస్థితి నెలకొందని తెలిపారు. వచ్చాక ఈ ప్రభుత్వం అధికారం లోకి వచ్చాక విద్యార్థులు గంజాయి మత్తుకు అలవాటు పడి తమ భవిష్యత్తును పాడు చేసుకుంటున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. రాష్ట్రాన్ని గంజాయి సరఫరా రాష్ట్రంగా మార్చిన ఈ ముఖ్యమంత్రి విద్యార్థులకు విద్యుతోపాటు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించకుండా విద్యార్థులను మత్తుకు బానిసలుగా చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో మాజీ ఎమ్మెల్యే కోళ్ల లలిత కుమారి, మాజీ ఎమ్మెల్సీ ద్వారపురెడ్డి జగదీష్, టిడిపి నాయకులు కరణం బలరామకృష్ణ, ప్రసాదుల వరప్రసాద్, కంది మురళి నాయుడు, ఆల్తి బంగారు నాయుడు తదితరులు పాల్గొన్నారు.

పంచాయతీ కార్యదర్శులు, డిజిటల్ అసిస్టెంట్లతో సమీక్షా సమావేశం

విశాలాంధ్ర-తెర్లాం: మం డలంలో మండల పరిషత్ కార్యాల యంలో పంచా యతీ కార్యదర్సులు, డిజి టల్ అసిస్టెంట్లతో సమీక్షా సమావేశం నిర్వహించిన ఎంపీడీఓ ఎస్.రామకృష్ణ. ఈ సందర్భంగా ప్రధానంగా ఈ గ్రామ స్వరాజ్ నందు జిపిడిపి అప్లోడ్, చెత్త నుండి సంపద కేంద్రాలు, చలివేంద్రాల నిర్వహణ, పారిశు ద్యం, తాగునీటి సరఫరా, గడప గడపకి మన ప్రభుత్వం, సచివాలయాల నిర్వహణ, బయోమెట్రిక్ హాజరు, ఫీవర్ సర్వే, సుస్థిర అభివృద్ధి లక్ష్యాలు, సి.ఆర్.యాప్ అప్డేషన్, రికార్డుల నవీకరణ, హౌసింగ్ ఈ-కే.వై.సి, వాలంటీర్ ఈ-కే.వై.సి తదితర అంశాలపై సమీక్షను నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఎంపీడీఓ మాట్లాడుతూ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న సచివాలయాల నిర్వహణలో పొరపాటులు వుండకూడదని ఎప్పటికి అప్పుడు రికార్డులు సరి చేసుకోవాలని, గ్రామాలలో పండుగలు నిర్వహిస్తున్నందున పారిశుద్యం పై దృష్టిసారించాలని మరియు అకాల వర్షాల కురుస్తున్న కారణంగా అంటువ్యాధులు ప్రభలే ఆస్కారం వున్నందున వీధులను, కాలువలను శుభ్రపరచి బ్లీచింగ్ పిచికారి చేయించాలని, ప్రతీ వాలంటీర్ ఈ -కే.వై.సి తప్పనిసరిగా చేయించుకోవాలని, ఫీవర్ సర్వే, సి.ఆర్.యాప్ మరియు ఇతర సర్వేలు తరితగతిన పూర్తిచేసుకోవాలని, నరేగా లో భాగంగా నిర్వహిస్తున్న ఉపాధిపనులను పర్యవేక్షణ చేయాలని, వేతనదారు మస్టర్లు పరిశీలనచేయాలని, రోడ్లకు ఇరువైపులా నాటిన మొక్కలను పర్యవేక్షణ బాధ్యతలు సక్రమంగా తీసుకొనేలా చర్యలను చేపట్టాలని, ప్రధాన కూడలిలో చలివేం ద్రాలను, మూగజీవాల కొరకు తోట్టెలను ఏర్పాటు చెయ్యాలని, గ్రామాలలో త్రాగునీటి సమస్య తలెత్తకుండా చూడాలని, ప్రతీ పథకం యొక్క లబ్దిదారుని సంబంధిత సమాచారం ప్రజలకు అందుబాటులో వుంచుకోవాలని, సచివాలయ సిబ్బంది బయో మెట్రిక్ హాజరును నిత్యం వినియోగించాలని మరియు సిబ్బంది కార్యకలాపాల పై వెళ్లినపుడు మూవ్మెంట్ రిజిస్టర్ నందు తగు వివరములు నమోదు చేయాలని ఆదేశించారు.

ఉపాధిహామీ పనులను ఎంపీడీఓ ఆకస్మిక తనిఖీ

విశాలాంధ్ర-తెర్లాం: మండలంలో గురు వారం ఎమ్.ఆర్.అగ్రహారం పాడి చెరువు నందు నిర్వహిస్తున్న ఉపాధి హామీ పనులను ఆకస్మికంగా తనిఖీ చేసిన ఎంపీడీఓ ఎస్.రామకృష్ణ ఈ సందర్భం గా మస్టర్లను, చేస్తున్న పనులను పరిశీలించి వేతనదారులు సమయపాలన పాటించి ఫీల్డ్ అసిస్టెంట్, టెక్నికల్ అసిస్టెంట్ వారు నిర్దేశించిన కొలతలు సకాలములో పూర్తిచేసి గరిష్ట వేతనం పొందాలని పనికివచ్చి వెళ్ళినపుడు తగు జాగ్రత్తలు తీసుకొని మంచినీరు వెంబడి తెచ్చుకోవాలని, రెండూ పూటలు పనిలోకి వచ్చి అప్పగించిన కొలతలను పూర్తిచేయాలని పనిలోనికి ఒకరికి బదులుగా ఒకరు రాకూడదు అని సూచించారు. కార్యక్ర మంలో వైస్ ఎంపీపీ సత్యన్నారాయణ, ఇంచార్జి పంచాయతీ కార్యదర్శి అప్పలస్వామి పాల్గొన్నారు.

జగనన్న విద్యాకానుకలో నోట్‌బుక్స్ పంపిణీ

విశాలాంధ్ర-తెర్లాం: మండలంలో 6టి10 క్లాస్ విద్యార్థులకు 2023-2024 విద్యాసంవత్సరంలో జగనన్న విద్యా కానుకలో భాగంగా సరఫరా చేయు నిమిత్తం గురువారం 28,074 నోట్‌బుక్స్ మండల స్టాక్ పాయింట్ కి ప్రభుత్వం చే సరఫరా జరిగిందని ఎమ్ఈఓ జే.త్రినాధరావు తెలిపారు. ఈ నోట్‌బుక్స్, గ్రాఫ్‌బుక్స్ 2023-2024 విద్యాసంవత్సరంలో చదివే 6టి10 విద్యార్థులకు పంపిణీ చేయడం జరుగుతుంది. జగన్న విద్యా కానుకటి లో భాగంగా క్రమంగా టెక్స్ట్ బుక్స్, షూస్, బెల్ట్ లు, సాక్స్, స్కూల్ బేగ్స్, డిక్షనరీస్, యూనిఫార్మ్ మండల స్టాక్‌పాయింట్ కి సరఫరా చేయబడి అని స్కూల్స్‌కి ప్రభుత్వ ఉత్తర్వులు ప్రకారం పంపిణీచేయడం జరుగుతాయని ఎంఈఓ తెలిపారు.

8న మంత్రులచే మహిళా పార్కు ప్రారంభం

విశాలాంధ్ర-విజయ నగరంటౌన్: నగరం లో మహిళల కోసం ప్రత్యేకంగా రూపొం దించిన పార్కును ఈనెల 8న రాష్ట్ర మంత్రులు బొత్స సత్యనారాయణ, ఆర్కే రోజా చేతులు మీదుగా ప్రారం భించనున్నట్లు డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్ర స్వామి వెల్లడించారు. ఈ మేరకు ఈరోజు పార్కు ప్రాంతానికి చేరుకొని ఆసాంతం పరిశీలిం చారు. అభివృద్ధి పనులు ఏ మేరకు వచ్చాయో అడిగి తెలుసుకున్నారు. 8వ తేదీ కల్లా అన్ని సమకూర్చి పనులు పూర్తి అయ్యే విధంగా చూడాలని అధికారులు ఆదేశించారు. అనంతరం మీడియాతో ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో తొలి మహిళా పార్కును ఈ నెల 8న ప్రారంభించి 11వ తేదీ కల్లా మహిళలకు అందుబాటులోకి తీసుకొస్తామని తెలిపారు. మహిళలకు ఉపయుక్తంగా ఉండే విధంగా ఓపెన్ జిమ్, స్విమ్మింగ్ పూల్, పిల్లలకు క్రీడా ప్రాంగణం, వాకింగ్ ట్రాక్ వంటివి ఏర్పాటుచేయడం జరిగింద న్నారు. మహిళలకు అందుబాటులో ఉండే విధంగా మహిళా పార్కును రూపుందించడం జరిగిందన్నారు. కోటి 60 లక్షలతో ఏర్పాటు చేసిన మహిళా పార్కును మహిళలందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో చాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షుడు కాపుగంటి ప్రకాష్ మాట్లాడుతూ మహిళల కోసం ప్రత్యేకించి పార్కును ఏర్పాటు చేయడం సంతోషదాయకమన్నారు. ఫోరంఫర్ పీపుల్ అధ్యక్షుడు డాక్టర్ వెంకట ేశ్వరరావు మాట్లాడుతూ అన్ని వర్గాల మహిళలకు పార్కు ఉపయుక్తంగా ఉంటుందన్నారు. డాక్టర్ సతీష్ మాటూరు, రాష్ట్ర పరిశ్రమల అభివృద్ధి మండల డైరెక్టర్ బంగారు నాయుడు,వివిధ డివిజన్ల కార్పొరేటర్లు అల్లు చాణక్య, మారోజు శ్రీను తదితరులు పాల్గొన్నారు.

ఎస్.కోట పట్టణంలో త్వరితగతిన అభివృద్ధి పనులు

సీసీ రోడ్డు, డ్రైన్ పనులకు శంఖుస్థాపన పూజలు చేసిన ఎమ్మెల్సీ రఘురాజు

విశాలాంధ్ర-శృంగవరపుకోట: ఎస్.కోట పట్టణంలో గుర్తించిన అభివృద్ధి పనులను త్వరితగతిన పూర్తి చేయనున్నట్లు ఎమ్మెల్సీ ఇందుకూరి రఘురాజు అన్నారు. ఎస్. కోట పట్టణంలోని గాయత్రిదేవి ఆలయం వెనుక గల నడబందలో మండల పరిషత్ నిధులతో చేపట్టబోయే సి.సి రోడ్డు, కాలువల పనులకు ఎంపీపీ ఎస్.సోమేశ్వరరావు, వైస్ ఎంపీపీ సుధారాజు, సర్పంచ్ జి.సంతోషికుమారితో కలిసి ఎమ్మెల్సీ రఘురాజు శంఖుస్థాపన పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎస్.కోట పట్టణంలో చేయా ల్సిన పనులను ఇప్పటికే గుర్తించామని, మేజరు పంచాయతీ నిధులు, మండల పరిషత్ నిధులను వెచ్చించి అభివృద్ధి పనులను పూర్తి చేసేలా కార్యాచరణ ఉంటుందని వెల్లడించారు. కార్యక్రమంలో ఎస్.కోట ఎం.పి.పి సండి సోమేశ్వ రరావు, వైస్ ఎం.పి.పి ఇందుకూరి సుధారాజు, ఎస్.కోట సర్పంచ్ జి.సంతోషికుమారి, ఎం.పి.టి.సిలు దారగిరి, సింహాచలం, దేవి, వార్డు మెంబర్ సూరిబాబు, మాజీ సర్పంచ్ & జె.సి.ఎస్ మండల ఇంఛార్జి కె.వెంకటరావు, నాయకులు గంగరాజు, రమణ, సూరి అప్పారావు, ప్రసాద్, నాగరాజు, సతీష్, మోపాడ శ్రీను, ఇంజనీరింగ్ సిబ్బంది, స్థానికులు పాల్గొన్నారు.

భోగాపురం విమానాశ్రయాన్ని ఎన్నిసార్లు శంకుస్థాపన చేస్తారు ?

ఏపీ బీజేపీ స్వచ్ఛభారత్ కో-కన్వీనర్ కుసుమంచి

విశాలాంధ్ర -విజయనగరంటౌన్: శంకుస్థాపన జరిగిన భోగాపురం విమానాశ్రయంకు మరలా శంకు స్తాపన చేయడంను ఆంధ్రప్రదేశ్ భాజపా స్వచ్ భారత్ కో. కన్వీనర్ కుసుమంచి సుబ్బారావు ఖండించారు. గురువారం ఆయన భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో జరిగిన విలేకర్ల సమావేశంలో మాట్లాడుతూ రాష్ట్రానికి సరైన రాజధాని లేదు కానీ, శంకుస్థాపన జరిగిన విమానాశ్రయంకు మరలా శంకుస్థాపన చేయడం హాస్యాస్పదంగా ఉందని అన్నారు. శంకుస్థాపన పైవున్న శ్రద్ధ నిర్మాణంపై లేదని, ఆ నిర్మాణంలోకూడా రాజకీయ లబ్ది చూసుకుంటున్నారని పేర్కొన్నారు. ఈ వైసీపీ ప్రభుత్వ పాలనా తీరును ప్రజలు గమనిస్తున్నారని, 2024 ఎన్నికలలో తగిన మూల్యం చూపిస్తారని తెలిపారు. ఈ సమావేశంలో భాజపా రాష్ట్ర యువమోర్చ నాయ కులు సరిది దుర్గాప్రసాద్, భాజపా నార్త్ జోన్, సౌత్ జోన్, ఈస్ట్ జోన్ అధ్యక్షులు ఇమంది సుధీర్, ఇప్పిలిగోపాల కృష్ణ, కొండల శ్రీనివాస్ పాల్గొన్నారు.

అధికారుల గైర్హాజర్‌పై ఎంపీపీ ఆగ్రహం

విశాలాంధ్ర-గంట్యాడ: గంట్యాడ మండల పరిషత్ సర్వసభ్య సమావేశానికి పలు శాఖలు అధికారులు గైర్హాజరు అవ్వడంపై ఎంపిపి ఆగ్రహం వ్యక్తం చేశారు మండల పరిషత్ సర్వసభ్య సమావేశం మండల పరిషత్ కార్యాల యంలో గురువారం ఎంపీపీ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో పలు శాఖల అధికారులతో సమీక్ష జరిపారు అనంతరం ఎంపీపీ హైమావతి మాట్లాడుతూ సమస్యలపై ప్రజలు ప్రజాప్రతి నిధులు అందించే అర్జీలకు సకాలంలో పరిష్కారం చూపాలని అధికారులకు ఎంపిపి హైమావతి సూచిం చారు ఈ సమావేశంలో కొన్ని శాఖలకు చెందిన అధికారులు గైర్హాజరావడంపై ఆక్షేపణ వ్యక్తం చేశారు మండల సమావేశానికి అధికారులు హాజరు కాకపోతే ఎలా అని ఆవేదన వ్యక్తం చేశారు ఇలాంటి చర్యలు పునరావృతము అయితే ఉపేక్షించేది లేదని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్ఎస్సి సెల్ అధ్యక్షులు జైహింద్ కుమార్ జడ్పీటీసీ నరసింహమూర్తి ఇన్చార్జ్ ఎంపీడీవో భానోజీ రావు సర్పంచులు ఎంపీటీసీలు పాల్గొన్నారు.

సిరిమాను తిరిగే ప్రాంతాల్లో సిఐ సందర్శన

విశాలాంధ్ర-సీతానగరం: మండలంలోని సీతానగరం, పెదబోగిలి, బుడ్డిపేట, అప్పయ్య పేట, జోగమ్మపేట గ్రామాల్లో సోమ, మంగళ, బుధవారాల్లో జరగనున్న భోగితల్లి గ్రామదేవత పండుగ సంధర్బంగా బందోబస్తు ఏర్పాటుగూర్చి పరిశీలన నిమిత్తం పార్వతీపురం సర్కిల్ ఇన్స్పెక్టర్ కృష్ణారావు, స్థానిక ఎస్ఐ నీలకంఠంలు కమిటీ సభ్యులతో కలిసి గురువారం సాయంత్రం పరిశీలించారు. మంగళవారం సీతానగరం, పెదబోగిలి గ్రామా ల్లోని సిరిమాను తిరిగే ప్రాంతాలను కూడా సందర్శన చేశారు. ఈఐదు గ్రామాల్లో దాదాపు రెండు లక్షల మంది ప్రజలు పండుగ లో పాల్గొంటారని కమిటీ సభ్యులు వారి దృష్టికి తెచ్చారు.ఇప్పటికే పార్కింగ్ తదితర ఏర్పాట్లు గూర్చి వారికి కమిటీ సభ్యులు వివరించారు. పండుగ సజావుగా, సక్రమంగా జరిగేందుకు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ తేరేజమ్మ గరికయ్య, ఉప సర్పంచ్ అరవింద్ కమిటీ సభ్యులు మమ్ముల విశ్వేశ్వరరావు,సవరపు రామారావు, సాల హరిగోపాల్, బుడితి శ్రీను, పిన్నింటి రామారావు,నాయుడు, ఆరిశెట్టి సత్యనారాయణ, ఆర్వీ కిషోర్, తదితరులు పాల్గొన్నారు. బలిజిపేటమండలంలోని బర్లి, తుమరాడ గ్రామాల్లో కూడా ఇదేరోజుల్లో గ్రామదేవత పండుగలు ఉండటంతో ఆయాగ్రామాల్లో కూడా సిఐ కృష్ణారావు సందర్శన చేశారు. ఆయనతో పాటు బలిజిపేట ఎస్ఐ ప్రశాంత్ కుమార్, ఆయాగ్రామాలకు చెందిన ప్రజాప్రతినిదులు, పెద్దలు పాల్గొన్నారు.

విహారయాత్రలకు ప్రత్యేక బస్సులు

విశాలాంధ్ర -పార్వతీపురం టౌన్: వేసవి సెలవులు దృశ్య పుణ్యక్షేత్రా లకు విహారయాత్రలకు వెళ్లే ప్రయాణికులకు మే జూన్ నెలలో ప్రత్యేక బస్సు సర్వీసులను నడపడం జరుగుతుందని స్థానిక డిపో మేనేజర్ ఈఎన్‌కే దుర్గ అన్నారు. అందులో భాగంగా ఒకే రోజున వైష్ణవ క్షేత్రాలైన అరసవిల్లి, శ్రీకూర్మం పుణ్యక్షేత్రాలను దర్శించు కొనేటట్లు, కళింగపట్నం బీచ్‌లో విహరించడానికి ప్రతి ఆదివారం ఉదయం 6 గంటలకు పార్వతీపురంలో బయలుదేరి సాయంత్రం ఆరు గంటలకు మరల పార్వతీపురం చేరుకొనే విధంగా 'ప్యాకేజి టూర్' నడుపబడును. ఈ ప్యాకేజి టూర్ నకు పెద్దలకు రూ.350/-లు, పిల్లలకు రూ.270లు చార్జి లు నిర్ణయించడం జరిగిం దన్నారు. ఆసక్తి గల ప్రయాణికులు ఈ సదవకాశాన్ని వినియోగించుకొని ఆన్లైన్లో గానీ, స్థానిక డిపో కార్యాలయంలో గాని టికెట్స్ బుక్ చేసుకోవచ్చన్నారు. బస్సుకి సరిపడ ప్రయాణి కులు ఉంటే ఏ రోజైన ప్రత్యేకంగా బస్సు ఏర్పాటు చేయడంజరుగుతుందనీ. ఈ విషయమై మరింత సమాచారంనకు డిపో మేనేజర్-9959225621, అసిస్టెంట్ మేనేజర్-9963198520, కావున యావన్మంది ప్రయాణికులు ఈ అవకాశాన్ని వినియోగించుకావాలన్నారు.

పూర్తిస్థాయి ప్రకృతి వ్యవసాయ గ్రామంగా చాపరాయి వలస

విశాలాంధ్ర-పాచిపెంట: చాపరాయి వలస గ్రామాన్ని పూర్తి స్థాయి ప్రకృతి వ్యవసాయ గ్రామంగా మార్చడానికి కృషి చేయాలని వ్యవసాయ అధికారి కే తిరుపతిరావు అన్నారు .గ్రామంలో ఏర్పాటు చేసిన రైతుల సమావేశంలో మాట్లాడుతూ ప్రకృతి సేద్య సిబ్బంది గ్రామ పెద్దల సహకారంతో గ్రామాన్ని పూర్తిస్థాయిలో ప్రకృతి సేద్య గ్రామంగా మార్చటానికి ఇప్పటి నుంచే కృషి చేయా లని గొట్టూరు ఎంపీటీసీ స్వగ్రామం మరియు అన్నివేళలా అందుబాటులో ఉండి నూతన వ్యవసాయ కార్యక్రమాల గురించి ఆసక్తిగలవాడని అలాగే స్వచ్ఛంద సంస్థ లయ సహకారాన్ని కూడా తీసుకుని గ్రామాన్ని పూర్తిస్థాయిలో ప్రకృతి సేద్య గ్రామంగా తీర్చిదిద్దాలని కోరారు గ్రామంలో ముఖ్యంగా ప్రత్తి మరియు మొక్కజొన్న పంటలు పండిస్తారని పత్తి పంట చుట్టూ జొన్న పంట రెండు వరుసలలో వేసుకోవాలని పత్తి పంట వరుసల మధ్య చిరుధాన్యాలు లేదా అపరాలు పండించుకోవాలని దీనివలన చీడపీడల నివారణ జరగడమే కాకుండా జీవ వైవిధ్యం పెరిగి అదనకు ఆదాయం వస్తుందని తెలిపారు గ్రామ ఎంపీటీసీ చదల రాజు మాట్లాడుతూ గ్రామస్తుల సహకారం ఉంటే తప్పనిసరిగా సంవత్సరం కాలంలో గ్రామాన్ని ప్రకృతి సేద్య గ్రామంగా మార్చవచ్చని గతంలో లేని పసుపు పంటను గ్రామస్తులకు అలవాటు చేశామని అన్నారు. ఇప్పుడు ప్రతి ఇంట్లో కొంత పసుపు ఉందని అలాగే కూరగాయలు అందరం పెరటిలోనే సాగు చేసుకుంటున్నామని తెలుపుతూ చిరుధాన్యాలు విత్తనాలు త్వరగా అందించాలని కోరారు.అలాగే చింత చెట్లు గ్రామంలో తక్కువగా ఉన్నాయని జీడి మామిడి దిగుబడి తక్కువగా ఉందని ఈ రెండింటిపై దృష్టి పెట్టినట్లయితే గిరిజనుల ఆదాయం బాగుంటుందని తెలిపారు. రైతులు మాట్లాడుతూ రసాయనాలు ఎక్కు వగా వాడకూడదని రసాయన ఎరువులపై ఖర్చు తగ్గించుకుని ప్రకృతి ఎరువు లను వాడుకుంటే ఆరోగ్యవంతమైన పంటను ప్రజల అందించవచ్చని సాగు ఖర్చులు కూడా బాగా తగ్గించుకోవాలని తరచుగా ప్రకృతి సేద్య పద్ధతులపై సమావేశాల గ్రామంలో ఏర్పాటుచేయాలని కోరారు అనంతరం ప్రకృతి సేద్య మండల కోఆర్డినేటర్ శ్రీనివాసరావు ఆధ్వర్యంలో ఘన ద్రవ జీవామృతం తయారీ కషాయాల తయారీ ఉపయోగాల గురించి రైతులకు వివరించారు.

అయ్యవార్లకి రాష్ట్ర ప్రభుత్వం షాక్..!

వేసవి డ్యూటీలకు సిద్ధం

విశాలాంధ్ర-పార్వతీపురం టౌన్: గతంలో ఎన్నడు లేనివిధంగా రాష్ట్ర ప్రభుత్వం కీలక నిర్ణయంతీసుకుంది. సెలవుల్లో ఉద్యోగ స్తులకు ప్రత్యేక విధులు అప్పగించింది. దీంతో అయ్యవార్లు రాష్ట్ర ప్రభుత్వ నిర్ణయంపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. వేసవిలో స్కూళ్ళు, కళాశాలలకి సెలవులు ఇవ్వడం తరతరాలుగా వస్తున్న సంప్రదాయం, అలాగే అధిక ఎండలు సీజన్ లో తొలుత ఒంటిపూట బడులు, ఫెయిల్ అయిన ఇంటర్ విద్యార్థులకి ప్రత్యేక తరగతులు ఇవ్వడం, అటు తర్వాత కొన్నాళ్ళపాటు సెలవులు ఇవ్వడం ఆనవాయితీగా వస్తుంది. అయితే దీనికి విరుద్ధంగా జగనన్న ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత విద్యారంగంలో అనేక మార్పులు చేపట్టింది. ప్రైవేటు పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలలను మార్పు చేసింది. నాడు నేడు పేరుతో స్కూళ్ళు, కాలేజీలలో పూర్తి స్థాయి వసతులు సమకూరుస్తున్నారు. విద్యార్థులు చక్కగా చదువుకునేందుకు ప్రభుత్వమే వారికి కావాల్సిన వాటన్నింటిని కూడా అందజేస్తూ విద్యాప్రమాణాలు పెరగాలని ప్రభుత్వం భావిస్తోంది. ఇలా కొత్తకొత్త విధానాలను తెరపైకి తెచ్చి వాటిని అమలుచేయడం, అందులో భాగంగా ఈ ఏడాది రాష్ట్ర ప్రభుత్వ ఉపాధ్యాయులకి సెలవులను రద్దుచేసింది. సెలవుల్లో ఉపాధ్యా యులకి పనులు అప్పగిస్తూ పాఠశాల విద్యాశాఖ కు ఇటీవల ఆదేశాలు జారీఅయ్యాయి. ఇప్పటికే ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు చేయాల్సిన పనులపై మార్గదర్శకాలను చేస్తూ దాని ప్రకారం ప్రధానోపాధ్యాయుడు రోజు పాఠశాలకి రావాలనీ, ఎక్కడైతే నాడు నేడు పనులు జరుగుతున్నాయో అక్కడ వేగంగా వాటిని పూర్తి చేసేలా చొరవ తీసుకోవాల్సిన బాధ్యత ప్రధానోపాధ్యాయులకు అప్పగించింది. ఒకవేళ ప్రధానోపాధ్యాయులు సెలవుపెడితే వేరే ఉపాధ్యా యుడు అక్కడ పాఠశాలలో విధుల్లో చేయాల్సి ఉంది.

అలాగే 3, 4, 5 తరగతుల విద్యార్థులకి వర్క్‌షీట్లు ఇవ్వాలని విద్యార్థుల ప్రవేశా లపై దృష్టి సారించి పిల్లలను ప్రభుత్వ బడుల్లో చేర్పించేందుకు వారు కృషిచేయాలన్నారు. అలాగే ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో చదువుతూ ఇంటర్మీడియట్ ఫెయిలైన విద్యార్థుల కోసం ప్రత్యేక శిక్షణా తరగతులు నిర్వహించా లన్నారు. ఈ నెల 21 వరకూ తరగతులు నిర్వహించి విద్యార్థులను అడ్వాన్స్ సప్లిమెంటరీ పరీక్షలకి సిద్ధంచేయా లన్నారు. ఇప్పటికే సంబందించిన ఆదేశాలను కూడా జిల్లా అధికారులకి జారి చేశారు. దీంతో జూనియర్ లెక్చరర్లు కూడా కళాశాలలకి పరుగులు తీస్తున్నారు. ఇంటర్ ఫలితాలను ప్రభుత్వం ఇటీవల విడుదల చేసింది. ఇప్పటికే ఫెయిల్ అయిన విద్యార్థులు సప్లిమెంటరీ పరీక్షల కోసం దరఖాస్తు చేసుకున్నారు. ఇంటర్ ప్రథమ, ద్వితీయ సంవత్సరంలలో ఫెయిల్ అయిన వారికి తరగతులు నిర్వహించి వారిపై లెక్చరర్లు శ్రద్ద పెట్టాలని ఇంటర్ బోర్డు ఆదేశాలు ఇచ్చింది. దీంతో ఫెయిల్ అయిన విద్యార్థులతో మాట్లాడి వారికి ఉన్న సందేహాలు నివృత్తి చేసే పనులలో జూనియర్ లెక్చరర్లు ఉన్నారు. అయితే కొంతమంది విద్యార్థులు ఇవేవి అర్థం చేసుకున్న పరిస్థితుల్లో కూడా లేదు. లెక్చరర్లు, తరగతుల నిర్వహణకి సిద్ధంగా ఉన్న వారు మాత్రం కళాశాల వైపు ముఖం చూపించేందుకు వెనుకడుగు వేస్తున్నారని అయ్యవార్లు చెబుతున్నారు. ఇది ఏ మేరకు విజయవంతం అవుతుందో వేచి చూడాల్సిందే.

ఆక్రమణ తొలగింపులో తహశీల్దార్ రంగప్రవేశం

జెసిబితో ఆక్రమణ తొలగించేందుకు కంచే ప్రభుత్వ శ్మశాన వాటికగా బోర్డులు

జెసిబి సహాయంతో తవ్విస్తున్న దృశ్యం.

విశాలాంధ్ర-వేపాడ : మండలంలోని వీలుపర్తి పంచాయతీ శివారు పెద దుంగాడ రెవెన్యూలో సర్వేనెంబర్ 36-2లో 0.62 సెంట్లు విస్తీర్ణం గల ప్రభుత్వ స్మశాన వాటికను రియల్ వ్యాపారి ఆక్రమించి వెంచర్ వేయడంతో విశాలాంధ్ర దినపత్రికలో రియల్ భూములో అదృశ్యమైన స్మశాన వాటిక అనే శీర్షిక వార్త ప్రచురిత మవడంతో స్పందించిన తహశీల్దార్ బుధవారం మండల సర్వేయర్, రెవెన్యూ ఇన్స్పెక్టర్ సిబ్బందిని పంపించి సర్వే చేయించగా ఆక్రమణ నిర్ధారణ అవడంతో గురువారం మండల తహసిల్దార్ ఎస్. కృష్ణంరాజు రంగ ప్రవేశం చేసి జెసిబి సహాయంతో స్మశాన వాటిక చుట్టూ బౌండరీ నిర్ధారణ చేసి జెసిబితో వెంచర్ల వేసిన రోడ్లను తవ్వించేశారు. అలాగే శ్మశాన వాటిక మధ్యలో రియల్ వ్యాపారి వేసిన రేకుల షెడ్డు ను జెసిబితో తొలగించేశారు. అలాగే ప్రభుత్వ స్మశాన వాటిక సర్వే నెంబర్ తో సహా బోర్డులను ఏర్పాటు చేసి ఆక్రమణదారులు శిక్షార్హులనే హెచ్చరిక బోర్డులను పాతించారు. అయితే గ్రామ ఇన్చార్జి విఆర్ఓ రామానుజం స్మశాన వాటిక ఆక్రమణ గురవలేదని తాసిల్దార్ కి తప్పుడు సమాచారం ఇచ్చినా విశాలాంధ్ర పత్రికలో వచ్చిన వార్తకు స్పందించిన తహసిల్దార్ రెవెన్యూ సిబ్బందిని పంపించి నిర్ధారణ చేసిన తర్వాత తహసీల్దారే స్వయంగా రంగ ప్రవేశం చేసి ఆక్రమణ తొలగించడం హర్షించదగ్గ విషయమని పలువురు అంటున్నారు. ఈ తొలగింపు కార్యక్రమంలో మండల సర్వేయర్ జి. అప్పలనాయుడు రెవిన్యూ ఇన్స్పెక్టర్ రామలక్ష్మి,ఇన్చార్జి విఆర్ఓ రామానుజం, వీఆర్ఏ జి.రాము,

హెచ్చరిక బోర్డులు పెట్టిస్తున్న దృశ్యం

వ్యక్తి మరణానికి కారకుడైనందుకు ఆటోడ్రైవర్‌కు ఏడాది జైలు

విశాలాంధ్ర-తెర్లాం: 2020 డిసెంబర్ 7న పెరుమాలి గ్రామ సమీపంలో శ్రీ సత్యసాయి స్కూల్ దగ్గర ఆటోడ్రైవర్ నాగల్ల అప్పలనాయుడు నిర్లక్ష్యంగా ఆటో నడపడం వలన రోడ్డుపక్కన ఉన్న స్థంభానికి గుద్దడం వల్ల కోనారి నరసింహులు అనే వ్యక్తి మరణించగా మరో ఇద్దరు వ్యక్తులు గాయపడడం అయింది. పిజిసిజే కంజేఎఫ్‌సిఎం కోర్టు మెజిస్ట్రేట్ సరోజినమ్మ ముద్దాయిలు ఒక సంవత్సరం జైలుశిక్ష రూ.2500లు ఫైన్ విధించడం అయిందని తెర్లాం ఎస్ఐ రమేష్ నాయుడు విలేకర్లతో తెలిపారు.

సీతంపేట శ్రీవారి ఆలయంలో భక్తులకు దర్శనం ప్రారంభం

- శుభకార్యాల కోసం గిరిజనులకు ఉచితంగా కల్యాణ మండపం
- కురుపాంలో శ్రీవారి ఆలయ నిర్మాణానికి చర్యలు
-టీటీడీ ధర్మకర్తల మండలి అధ్యక్షులు వైవి.సుబ్బారెడ్డి

విశాలాంధ్ర-సీతంపేట: సీతంపేటలో ఆగమోక్తంగా శ్రీ వేంకటేశ్వరస్వామి వారి ఆలయ మహాసంప్రోక్షణ, భక్తులకు శ్రీవారి దర్శన భాగ్యం గురువారం ఉదయం 10:30 గంటల నుండి కల్పించారు. ముఖ్యమంత్రి శ్రీ వైఎస్.జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు ధర్మ ప్రచారంలో భాగంగా గిరిజన, మత్స్యకార, దళితవాడలు ఇతర వెనుకబడిన ప్రాంతాల్లో పెద్ద ఎత్తున ఆలయాల నిర్మాణం చేపడుతున్నామని టీటీడీ ధర్మకర్తల మండలి అధ్యక్షులు వైవి.సుబ్బారెడ్డి తెలిపారు. పార్వతీపురం మన్యం జిల్లా సీతంపేటలో టిటిడి నూతనంగా నిర్మించిన శ్రీ వేంకటేశ్వర స్వామివారి ఆలయ మహాసంప్రోక్షణ గురువారం శాస్త్రోక్తంగా జరిగింది. కార్య క్రమంలో వైవి.సుబ్బారెడ్డి దంపతులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా చైర్మన్ మీడియాతో మాట్లాడుతూ సుదూర ప్రాంతాల నుంచి తిరుమలకు విచ్చేసి స్వామివారిని దర్శించుకోలేని భక్తుల కోసం గడిచిన నాలుగేళ్లలో రెండు తెలుగు రాష్ట్రాల్లోని వెనుకబడిన ప్రాంతాల్లో సుమారు 2 వేల ఆలయాల నిర్మాణానికి చర్యలు చేపట్టామని తెలిపారు. సీతంపేటలో ఒకటిన్నర సంవత్సరాల అతి తక్కువ వ్యవధిలో దాదాపు రూ.10 కోట్లతో ఆలయ నిర్మాణం చేపట్టామని చెప్పారు. ఆలయం వద్ద నిర్మించిన కల్యాణ మండపాన్ని మరింతగా విస్తరించి, చుట్టుపక్కల గిరిజన భక్తులు ఉచితంగా శుభకార్యాలు చేసుకునేందుకు అవకాశం కల్పిస్తామని వెల్లడించారు. మరో గిరిజన ప్రాంతమైన రంపచోడవరంలో ఈనెల 17 నుంచి 22వ తేదీ వరకు నూతన ఆలయం మహా సంప్రోక్షణ నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నామని తెలియజేశారు. అదేవిధంగా ఏజెన్సీ ప్రాంతమైన కురుపాంలో శ్రీవారి ఆలయాన్ని నిర్మించేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. గిరిజనులకు రవాణా, వసతి, ఆహారం ఉచితంగా కల్పించి తిరుమల బ్రహ్మోత్సవాలు, వైకుంఠ ద్వార దర్శనం ఉచితంగా చేయిస్తున్నామని తెలిపారు. ఈ ప్రాంతాల నుంచి స్వామివారి మీద అచంచలమైన భక్తి విశ్వాసాలతో వేలాది మంది శ్రీవారి సేవకులు తిరుమలకు విచ్చేసి తోటి భక్తులకు సేవ చేయడం అభినందించదగ్గ విషయమన్నారు. వీరందరికీ స్వామివారి ఆశీస్సులు మెండుగా ఉండాలని కోరుకుంటున్నానని, రాబోయే రోజుల్లో ఈ ప్రాంతాల నుండి మరింతమంది శ్రీవారి సేవకులుగా భక్తులకు సేవలు అందించాలని కోరారు.ఈ సందర్భంగా ఉదయం యాగశాలలో మహాపూర్ణాహుతి నిర్వహించారు. ఆ తరువాత కుంభ ప్రదక్షిణ చేశారు. ఉదయం 7.30 నుంచి 8.30 గంటల మధ్య వృషభ లగ్నంలో మహాసంప్రోక్షణ, కళావాహన చేపట్టారు. ఈ క్రతువుల ద్వారా యాగశాల లోని కలశాలలో ఇమిడి ఉన్న దేవతాశక్తిని శ్రీ వేంకటే శ్వరస్వామి, శ్రీ పద్మావతి అమ్మవారు, శ్రీ గోదాదేవి, శ్రీ గరుడా ళ్వార్, ద్వార పాలకుల విగ్రహా ల్లోకి ఆవాహన చేశారు. అనంతరం అక్షతారోపణ, బ్రహ్మ ఘోష, ఆచార్య బహు మానం అందించారు.సీతంపేట ఆలయ మహాసంప్రోక్షణ సందర్భంగా ఆరు రోజులపాటు నిర్వహించిన కార్యక్రమాల్లో శ్రీవారి సేవకులు విశేష సేవలు అందించారు. భక్తులకు తాగునీరు, అన్నప్రసాదాల పంపిణీ, ఆలయానికి అవసరమైన పూలు కట్టడం తదితర సేవలు అందించారు. పార్వతీపురం మన్యం, శ్రీకాకుళం జిల్లాల నుంచి దాదాపు 600 మంది శ్రీవారి సేవకులు భక్తులకు సేవలు అందించారు. కార్యక్రమంలో ఎంపి చంద్రశేఖర్, జెఈవో వీరబ్రహ్మం, ఎమ్మెల్సీ పాలవలస విక్రాంత్, ఎమ్మెల్యేలు వి.కళావతి, పుష్పశ్రీవాణి, రెడ్డిశాంతి, కంబాల జోగులు, చిన్న అప్పలనాయుడు, టీటీడీ బోర్డు సభ్యులు మల్లాది కృష్ణారావు, ఐటీడీఏ పీవో కల్పనా కుమారి, సబ్ కలెక్టర్ నూరుల్ కోమర్, జీసీసీ ఎండి శ్రీ సురేష్ కుమార్, తిరుమల శ్రీవారి ఆలయ ప్రధానార్చకులు శ్రీ వేణుగోపాల దీక్షితులు, టిటిడి వైఖానస ఆగమసలహాదారు మోహనరంగాచార్యులు, కంకణభట్టార్ శేషాచార్యులు, చీఫ్ ఇంజినీర్ నాగేశ్వరరావు, ఎస్ఇలు టివి.సత్యనారాయణ, వెంకటేశ్వర్లు, విజివో శ్రీ మనోహర్, డెప్యూటీ ఈవోలు గుణభూషణ్ రెడ్డి, వెంకటయ్య, శివప్రసాద్, ఇఇ సుధాకర్, ఏఈఓ రమేష్, డెప్యూటీ ఇఇలు ఆనందరావు, నాగరాజు, జెఈ రవికుమార్, సూపరింటెండెంట్ వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

పిల్లలకు విజ్ఞానం, వినోద, వికాసం అవసరం

విశాలాంధ్ర-బెలగాం : పిల్లలకు విజ్ఞానం, వినోదం, వికాసం అవసర మని అది చుట్టూ ఉన్న సమాజంలో కరువైందని ప్రముఖ కవి, రచయిత గంటేడ గౌరినాయుడు అన్నారు. యుటిఎఫ్, ఐద్వా, ఎస్ఎఫ్ఐ, సిఐటియు ఆధ్వర్యంలో వేసవి వినోదం పేరుతో రాష్ట్ర వ్యాప్తంగా చిల్డ్రన్స్ క్లబ్బు ఏర్పాటు చేయడంలో భాగంగా గురువారం స్థానిక బెలగాం చర్చి వీధిలో గల వేదంతా జూనియర్ కళాశాలలో పార్వతీపురం చిల్డ్రన్స్ క్లబ్ (పిసిసి) వర్క్ షాప్ ను ఐద్వా జిల్లా కార్యదర్శి రెడ్డి శ్రీదేవి అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా గంటేడ గౌరినాయుడు మాట్లాడుతూ కార్పొరేట్, ప్రైవేట్ సరళీకరణ విధానాల అభివృద్ధిలో పిల్లలే సూత్రధారులుగా నిలుస్తున్నారని, వారి మనసులను ఆకట్టుకునేటట్లుగా చేస్తున్నాయన్నారు. పాఠ్యపుస్తకాల కన్నా సెల్ ఫోన్లకు, టీవీలకు, కంప్యూటర్లకు ఎక్కువ మొగ్గు చూపుతున్నారని, మరికొంత మంది పిల్లలు వారి యొక్క జీవన కుటుంబ పరిస్థితుల వల్ల చెడు అలవాట్లకు గురవుతూ వారికి తెలియకుండానే వాటికి బానిసలుగా మారిపోతున్నారని తెలిపారు. పిల్లలకు ఆలోచన జ్ఞాపకశక్తి ఎక్కువగా ఉంటుందని, ఇంట్లో గాని, తన చుట్టుప్రక్కల జరుగుతున్న పరిణామాలను చాలా త్వరగా, తేలికగా ఆశ్వదించగలరని కావున పిల్లలకు శాస్త్రీయ ఆలోచనలను పెంచే సామాజిక అంశాలపై, మంచి చెడులపై, లింగ, కుల వివక్షతలపై చైతన్యం కల్పించుటకు కృషిచేపట్టాలని కోరారు. యుటిఎఫ్ రాష్ట్ర సహాయ కార్యదర్శి ఎస్. మురళీమోహన్‌రావు మాట్లాడుతూ పిల్లలు మంచికి దూరమౌతున్నారంటే చెడుకు దగ్గరతున్నట్లేనని వారికి మంచి భవిష్యత్ అందించాల్సిన బాధ్యత మనందిరిపైన ఉందని, అటువంటి భవిష్యత్తుకు పార్వతీపురం చిల్డ్రన్స్ క్లబ్ (పిసిసి) వేదిక కాబోతుందన్నారు.

అనంతరం పిల్లలు వేసవి ఎండలకు గురికాకుండా సమ్మర్ క్యాంప్ వేసవి వినోదం పేరుతో న్యూస్ పేపర్లతో బొమ్మలు తయారుచేయడం, దేశభక్తి గేయాలు, డ్రాయింగ్, రింగు ప్లే వంటి రకరకాల ఆటలను నేర్పించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ జిల్లా కార్యదర్శి జి. జ్యోతి, మధ్యాహ్న భోజనం జిల్లా కార్యదర్శి వై. శాంతికుమారి, సిఐటియు జిల్లా ఉపాధ్యక్షురాలు వి. ఇందిరా, యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు తోట రమేష్, ఎస్ఎఫ్ఐ నాయకులు పి. రాజశేఖర్, హెచ్. సింహాచలం, కె. రాజు, కె. భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

భూముల రీసర్వే పూర్తయిన గ్రామాల్లో హద్దురాళ్లు ఏర్పాటు

జిందాల్ ప్రతినిధులతో త్వరలో సమావేశం

రెవెన్యూ డివిజనల్ అధికారి సూర్యకళ

విశాలాంధ్ర-శృంగవరపుకోట : రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన గ్రామాల్లో భూముల రీసర్వే ప్రక్రియ శరవేగంగా జరుగు తోందని, రీసర్వే పూర్తయిన గ్రామాల్లో సరిహద్దు రాళ్లను వేసే ప్రక్రియ కూడా చేపట్టామని విజయనగరం రెవెన్యూ డివిజనల్ అధికారి ఎంవీ సూర్యకళ తెలియజేశారు. ఎస్.కోట మండలంలో శివరామరాజుపేట (బీకేఆర్ పురం) గ్రామంలో భూముల రీసర్వే పూర్తి కావడంతో సరిహద్దు రాళ్లు వేసే ప్రక్రియను ఆర్డీవో సూర్యకళ గురువారం ఆకస్మికంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఎస్.కోట మండలానికి ప్రస్తుతం 8500 సరిహద్దు రాళ్లను (స్టోన్స్) అందుబాటులో ఉంచామని తెలిపారు. భూముల రీసర్వే పూర్తయిన బీకేఆర్ పురంలో 2321 సరిహద్దు రాళ్లు, కృష్ణాపురం గ్రామంలో 1976 సరిహద్దు రాళ్లు వేసే పని జరుగుతోందన్నారు. ఇక ఎస్.కోట మండలంలోని రీసర్వే పూర్తయిన దారపర్తి గిరిశిఖర పంచాయతీ కురిడి, కిల్తంపాలెం పంచాయతీ కృష్ణమహంతిపురం గ్రామాల్లో హద్దు రాళ్లు వేసే పని పూర్తయిందని ఆర్డీవో సూర్యకళ చెప్పారు. గ్రామాల్లో భూముల రీసర్వే పూర్తయి సరిహద్దు రాళ్లు ఏర్పాటు జరిగితే భూవివాదాలు, కోర్టుల్లో సివిల్ వ్యాజ్యాలు తగ్గుతాయని, ప్రజలు, రైతులకు మేలు జరుగుతుందని ఆర్డీవో సూర్యకళ స్పష్టం చేశారు.

- జిందాల్ ప్రతినిధులతో త్వరలో సమావేశం

ఎస్.కోట మండలంలోని బొడ్డవర పరిసర ప్రాంతాల్లో జిందాల్ అల్యూమినియం పరిశ్రమ ఏర్పాటు కోసం సేకరించి ప్రస్తుతం ఖాళీగా ఉన్న సుమారు 1100 ఎకరాల భూముల్లో అపెరల్ పార్కు, పెయింట్ల తయారీ వంటి కొత్త పరిశ్రమలను ఏర్పాటు చేయనున్నట్లు విన్పించిన వార్తల విషయంతో పాటు ఇప్పటికీ కొంతమంది భూములిచ్చిన రైతులకు జిందాల్ యాజమాన్యం నుండి రావాల్సిన పరిహారం గురించి ఆర్డీవో సూర్యకళను ప్రశ్నించగా త్వరలోనే జిందాల్ ప్రతినిధులతో సమావేశం ఏర్పాటు చేసి అన్ని విషయాలు చర్చించనున్నట్లు ప్రకటించారు.

- పెందుర్తి-బొడ్డవర హైవే రహదారికి హద్దులు నిర్ధారణ

విశాఖ జిల్లాలోని పెందుర్తి నుండి ఎస్.కోట మండలం బొడ్డవర వరకు జాతీయ రహదారి నిర్మాణంలో భాగంగా ప్రస్తుతం రహదారి హద్దులు నిర్ధారణ, పెగ్గింగ్ వంటి పనులు చేపడతారని, ఈ పనులు జూన్ నెలలోగా పూర్తి చేసి తదనంతరం హైవే రోడ్డు పనులు ప్రారంభిస్తారని ఆర్డీవో ఎంవీ సూర్యకళ వివరించారు. ఆర్డీవో వెంట తహశీల్దార్ డి.శ్రీనివాసరావు, రీసర్వే డీటీ కీర్తన తదితరులు ఉన్నారు.

ఘనంగా నృసింహస్వామి జయంతి

విశాలాంధ్ర-సీతానగరం: గురువారంనాడు నృసింహస్వామి జయంతి (నరసింహస్వామిజయంతి)ని ఘనంగా నిర్వహించారు. స్థానిక శ్రీ వేణుగోపాలస్వామి ఆలయ ప్రాంగణంలోగల శ్రీ లక్ష్మీ నరసింహస్వామి ఆలయంలో తెల్లవారుజామున మూడున్నరగంటనుండి శ్రీలక్ష్మీ నరసింహ స్వామి వారికి పంచామృతాలతో అభిషేక కార్యక్రమం నిర్వహించారు. ఆలయ అర్చకులు పీసపాటి శ్రీనివాసాచార్యులు, రామానుజాచార్యులు తెలిపారు. వివిధప్రాంతాలనుండి భక్తులందరూ పెద్దఎత్తున కార్యక్రమంలో పాల్గొని స్వామివారిని దర్శించుకుని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. దీంతోపాటు ప్రతీ గురువారం నిర్వహించే శ్రీలక్ష్మీ నరసింహస్వామీ దేవాలయంలో జరుగుతున్నముడుపుపూజలకు పెద్ద ఎత్తున వివిధ ప్రాంతాలనుండి భక్తులు విచ్చేసి భక్తిశ్రద్ధలతో, ఉపవాసాలతో పూజల్లో పాల్గొంటున్న సంగతి తెలిసిందే. రెండూ ఒకేవారం పడటంతో భక్తులు తండోప తండాలుగా తరలి వచ్చారు. గురువారం జరిగిన అభిషేకంలో ఆలయధర్మకర్త,బొబ్బిలి మాజీ మున్సిపల్ చైర్మన్,యువతకు బేబీనాయన, ఆలయ నిర్వాహకులు చెలికాని గోపాలకృష్ణ భారతి దంపతులు, బొబ్బిలి మాజీ మున్సిపల్ చైర్మన్ తూముల అచ్యుత వల్లి తదితరులు పాల్గొన్నారు.

సందలింగిలో ఇదేంఖర్మ-మనరాష్ట్రానికి కార్యక్రమం నిర్వహణ

విశాలాంధ్ర-పార్వతీపురం : మండలంలో మరికి పంచాయతీలోని సందలంగి గ్రామంలో ఇదేంఖర్మ -మన రాష్ట్రానికి కార్యక్రమంను టీడీపినియోజక వర్గఇంచార్జి బొబ్బిలి చిరంజీవులు ఆధ్వర్యంలో గురువారం సాయంత్రం నిర్వహించారు. గ్రామంలోని ఇంటింటికి వెళ్లి గతమూడున్నర ఏళ్లలో వైఎస్సార్సీపీ అన్నివిధాలుగా వైఫల్యం చెందిందని తెలిపారు.నిరుద్యోగం, ఆడబిడ్డలకు భద్రత ఏది, బాదుడే బాదుడు, మద్యాంధ్ర ప్రదేశ్, ఊసేలేని అభివృద్ధి, కానరానిరోడ్లు, ఇసుక ఇక్కట్లు, ఏపీరాజదాని ఏది?, అనకొండలా అవినీతి, షాక్ కొట్టించే కరెంటుధరలు, గిట్టనిగిట్టుబాటుధరలు తదితర అంశాలపై ప్రభుత్వ వైఫల్యాలను వివరించారు.టిడిపినాయకులు ఇదేం ఖర్మ గోడపత్రికలు ప్రతీ ఇంటివద్ద అందజేసి ప్రభుత్వ వైఫల్యాలను వివరించారు. ఈకార్యక్రమంలో నాయకులు గొట్టాపు వెంకటనాయుడు బోనుచంద్రమౌళి, తదితరులు పాల్గొన్నారు.

గుంకలాంలో గడపగడపకూ మన ప్రభుత్వం

విశాలాంధ్ర -విజయనగరం టౌన్: సంక్షేమ సారథిగా.. అభివృద్ధికి వారధిగా డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్ర స్వామి నిలుస్తున్నారని పిఎసిఎస్ అధ్యక్షులు కెల్ల త్రినాథరావు అన్నారు. గురువారం విజయనగరం మండలంలోని గుంకలాం గ్రామంలో నిర్వహించిన గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్ర స్వామి పాల్గొన్నారు. గడపగడపకూ పర్యటిస్తూ ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాల అమలు తీరును తెలుసుకుంటూ, స్థానిక సమస్యలపై ఆరా తీశారు. ఇటీవల ఉద్యోగ విరమణ పొందిన హౌసింగ్ ఏఈ వర్మరాజును ఈ సందర్భంగా దుశ్శాలువతో కోలగట్ల సత్కరించారు. విధి నిర్వహణలో ఆయన సేవలను కొనియాడారు. అనంతరం కెల్ల త్రినాథరావు, వైఎస్సార్ సీపీ నాయకులు రాంబాబు మాట్లాడుతూ.. నియోజకవర్గంలో కోలగట్ల నేతృతంలో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు సాగుతున్నాయన్నారు. గుంకలాం గ్రామంలో మౌలిక సదుపాయాలను కల్పిస్తూ, ప్రభుత్వ సంక్షేమ పథకాలను నిష్పక్షపాతంగా అందిస్తూ ఆదర్శంగా నిలుస్తున్నారన్నారు. గత ప్రభుత్వ హయాంలో ప్రజలను పట్టించుకునే నాథుడే కరువయ్యారన్నారు. అధికారం చేపట్టాక కోలగట్ల వీరభద్రస్వామి ప్రతిరోజూ ప్రజాసేవే దినచర్యగా పాటుపడుతున్నారన్నారు. ప్రజా సమస్యలను తెలుసుకోవడం, పరిష్కరించడమే ధ్యేయంగా ఆయన కృషి చేస్తున్నారని చెప్పారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ నారాయణ, వివిధ శాఖల అధికారులు, సచివాలయ సిబ్బంది, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

గంజాయి అక్రమ రవాణాపై విస్తృత తనిఖీలు

విశాలాంధ్ర-పార్వతీపురం: మన్యం జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఆదేశాలు మేరకు గంజాయి విక్రయం, అక్రమరవాణా, అడ్డుకట్టవేసేం దుకు విస్తృత తనిఖీలు నిర్వహిస్తున్నట్లు మన్యం జిల్లా పోలీస్ కార్యాలయం ఒక ప్రకటనలో తెలిపారు. పార్వతీపురం మన్యం జిల్లాలోని గంజాయి రవాణా ,విక్రయం జరగకుండా విస్తృత తనిఖీలు నిర్వహించాలని, జిల్లా బోర్డర్లో మరియు మారుమూల ప్రాంతాలలోను, ముఖ్యమైన ప్రదేశాలు బస్‌స్టాండ్స్ , రైల్వే స్టేషన్లులలో తనిఖీలు నిర్వహించాలని, తరచుగా వాహనాలు తనిఖీలు నిర్వహించాలని జిల్లా పోలీస్ అదికారులుకు సూచన లిచ్చారు .గంజాయి అక్రమ రవాణా, విక్రయాలను పూర్తిస్థాయిలో అరికట్టడానికి తగిన పటిష్టమైన చర్యలు తీసుకోవాలన్నారు. గంజాయి విక్రయించే వారు ఎక్కువగా శ్రామికులను, యువతను లక్ష్యంగా చేసుకొని విక్రయిస్తూ ఉంటారన్నారు. గతంలో గంజాయి విక్రయించిన ప్రాంతాలపై, వ్యక్తులపై పోలీస్ స్టేషన్ ఎస్.హెచ్.ఓ లు నిఘా ఉంచాలన్నారు. . ఈ గంజాయి వల్ల యువత మీద చెడుప్రభావం ఎక్కువగా పడుతుంది అని, దీనివల్ల వాళ్ళ భవిషత్తు నాశనం అవుతుంది అని పేర్కొన్నారు. గంజాయి సంబంధిత కేసులలో ఎవరైనా ఒక ముద్దాయి పట్టుపడితే అతడిని పూర్తిస్థాయిలో విచారించి గంజాయి సరఫరా ఎక్కడి నుంచి వస్తుందో, చివరిగా ఎవరు వినియోగిస్తున్నారో వారి పూర్తి వివరాలను తెలుసుకొని వారిని అరెస్ట్ చేసి వారందరిపై కఠినమైన శిక్ష పడేలాగా కేసులు నమోదు చేసి, గంజాయి విక్రయాలను సమూలంగా అరికట్టాలని జిల్లా ఎస్పీ ఆదేశించారు. గంజాయి రవాణా ,విక్రయం మీద ఎటువంటి సమాచారం తెలిసిన ప్రజలు పోలీస్ అదికారులకి తెలియచేయాలని ఆయన పేర్కొన్నారు.

గిరిజన గ్రామాల్లో కాంగ్రెస్ పార్టీ 'హాత్ సే హాత్ జోడో యాత్ర'

విశాలాంధ్ర-శృంగవరపుకోట : శృంగవరపుకోట మండలం, మూల బొడ్డవర, శివారు ఆదివాసీ గ్రామమైన బొడ్డపాడులో 'హాత్ సే హాత్ జోడో అభియాన్ యాత్ర' కార్యక్రమాన్ని గురువారం రాత్రి చేపట్టారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఆదివాసుల అభివృద్ధి, సంక్షేమం కోసం చేపట్టిన కార్యక్రమాలను, బీజేపీ ప్రభుత్వం రాహుల్ గాంధీ మీద చేపడుతున్న దుష్ట చర్యలను ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ఎస్.కోట మండల అధ్యక్షులు జి.బంగారునాయుడు, విజయనగరం జిల్లా ఎస్టీ సెల్ అధ్యక్షులు సీహెచ్.అచ్చిబాబు, ఏపీ యూత్ కాంగ్రెస్ జనరల్ సెక్రటరీ పూడి శ్రీనివాసరావు, బొడ్డపాడు వార్డ్ మెంబెర్ డి.సన్యాసి, పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

ఉపాధిహామీ పథకం పనులను పరిశీలించిన డ్వామా పీడి, ఎంపిడిఒ

విశాలాంధ్ర-సీతానగరం: మండలంలోని బూర్జ, ఇప్పలవలస గ్రామాల్లో జరుగుతున్న ఉపాధి హామీపథకం పనులను జిల్లా జలయాజమాన్య సంస్థ ప్రోజెక్టు డైరక్టర్ కె.రామచంద్రరావు, ఎంపిడిఓ ప్రసాద్ లు గురువారం తనిఖీలు నిర్వహించారు. మస్టర్లు తనిఖీలుచేసారు. ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాల మేరకు వేతన దారులకు నిర్దేశించిన కూలీడబ్బులు వచ్చే విధంగా రెండు పూటలా పనులు చేయాలని కోరారు. కొలతలు ప్రకారం పనులు చేయాలని కోరారు.వారితోపాటు ఉపాధి హామీ పథకం మండల స్టాఫ్, ఫీల్డ్ అసిస్టెంట్లు, ఉపాధి హామీసిబ్బంది పాల్గొన్నారు. ఇదిలా ఉండగా ఇప్పలవలసలో సాంకేతిక సమస్యల వలన మూడు రోజులు మాత్రమే పనులు పెట్టడం జరగలేదని ఎంపిడిఓ ప్రసాద్ తెలిపారు. ఈగ్రామంలో మూడు వారాలుగా పనులు జరగలేదని సర్పంచ్ విశాలాంధ్ర దినపత్రికకు తెలియజేయగా దీనికి స్పందించిన ఎంపిడిఓ గురువారం పనులవద్దకు వెళ్లి వేతనదారులతో మాట్లాడారు.ఈగ్రామంలో మూడు వారాలుగా కాదని, మూడు రోజుల పాటు సాంకేతిక కారణాలతో పనులు పెట్టనప్పటికీ ప్రస్తుతం జరుగుతున్నాయని తెలిపారు.

జగనన్న సంక్షేమ క్యాలెండరును ఆవిష్కరించిన కలెక్టర్ నిశాంత్ కుమార్

విశాలాంధ్ర-పార్వతీపురం : జగనన్న సంక్షేమ క్యాలెండరును జిల్లాకలెక్టరు నిశాంత్ కుమార్ గురువారం ఆవిష్కరించారు. ప్రభుత్వం సంక్షేమ పథకాల క్యాలెండరు ప్రకటించి షెడ్యూలు ప్రకారం అమలుచేస్తుం దన్నారు. 2023-24 సంవత్సరానికి అమలుచేయనున్న సంక్షేమ పథకాలు వివరాలతో ముద్రించిన జగనన్న ప్రభుత్వ సంక్షేమ కాలెండరును కలెక్టరు కార్యాలయంలో జిల్లా కలెక్టరు నిశాంత్ కుమార్ విడుదల చేసారు. ఈకార్యక్రమంలో సంయుక్త కలెక్ట సి. విష్ణు చరణ్, జిల్లా రెవిన్యూ అధికారి జె. వెంకట రావు, డి.ఆర్.డి.ఏ ప్రాజెక్టు డైరెక్టర్ పి. కిరణ్ కుమార్, జిల్లా పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ అధికారి డా.ఎం.వి.ఆర్.కృష్ణాజి, జిల్లా ఆర్.డబ్ల్యు.ఎస్ ఇంజనీరింగ్ అధికారి ఓ. ప్రభాకర రావు, గృహ నిర్మాణ సంస్థ ప్రాజెక్ట్ డైరెక్టర్ పి.రఘురాం, జిల్లా నీటి యాజమాన్య సంస్థ ప్రాజెక్ట్ డైరెక్టర్ కె. రామ చంద్ర రావు, జిల్లా వ్యవసాయ అధికారి కె. రాబర్ట్ పాల్, జిల్లా సమాచార పౌర సంబంధాల అధికారి లోచర్ల రమేష్ తదితరులు పాల్గొన్నారు.

భద్రతలో రాజీ లేకుండా బ్రిడ్జి పునరుద్ధరణ

విశాలాంధ్ర-ఇచ్ఛాపురం: భారీ బరువుతో కూడిన గ్రానైట్ తరలించే ట్రైలర్ బహుదనది వంతెన పై నుండి వెళ్ళడంతో బ్రిడ్జి కూలిన పరిస్థితిని గురువారం కలెక్టర్ శ్రీకేష్ బాలాజీ లాఠ్కర్ స్వయంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు ఇప్పటికే ఇక్కడి పరిస్థితి పై నివేదికలు తెప్పించుకోవడం జరిగిందని, వంతెన మోయగల బరువు కంటే అదనపు బరువులతో వాహనాలు వెళ్తుండటం వల్లనే కూలినట్లు తెలుస్తుందని, వంతెన కూలిపోయి ఇతర ప్రాంతాల రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడిన నేపథ్యంలో బద్రత నాణ్యతలో రాజీ లేకుండా బ్రిడ్జిని తాత్కాలికంగా పునరుద్ధరించి ద్విచక్ర వాహనాలు, పాదచారులకు మాత్రమే అనుమతి ఉండేలా చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ప్రస్తుతం ప్రజలు రాకపోకలు సాగించడం ప్రధానమని, బ్రిడ్జి పునరుద్ధరణకు అవసరమైన నిధులను అవసరం మేరకు ప్రకృతి వైపరిత్యాల గ్రాంటు ద్వారానైనా మంజూరు చేస్తానని చెప్పారు. ఎన్ని రోజుల్లో బ్రిడ్జిని అందివ్వగలరని ఆర్ & బి అధికారులను అడిగి తెలుసుకున్న కలెక్టర్, మాట ప్రకారం పనులు జరగాలని, అవసరమైతే మూడు రోజుల్లో షార్ట్ టెండర్ లేదా నామినేషన్ పద్ధతిలో పనులు జరిపించాలని సూచించారు. పరిస్థితిని చక్కదిద్దడానికి తాను నిధులు మంజూరు చేస్తానని, నిర్మాణంలో ఏ లోపం వచ్చినా ఆర్ & బి అధికారులే బాధ్యులని అన్నారు. దాంతో పాటే జిల్లాలో ఇతర ప్రాంతాల్లో కూడా శిధిలావస్థకు చేరుకుంటున్న వంతెన జాబితా సిద్ధం చేయాలని తెలిపారు. బాహుదా నది పై వంతెన కాలం చెల్లిందని, ఎక్కువ లోడు వెళ్ళరాదని హెచ్చరికలు ఉన్నా లోడుతో ప్రవేశించిన వాహనం పై కేసు నమోదు జరిగిందని, ఇప్పటికే బాహుదా నది పై కొత్త వంతెన కోసం 20కోట్లతో ప్రభుత్వానికి ప్రతిపాదన పంపామని, నిధులు, సాంకేతిక మంజూరుకు కొంత సమయం పట్టే అవకాశం ఉన్నందున తాత్కాలికంగా రాకపోకల కోసం వంతెన పునరుద్ధరణ అవసరమని అభిప్రాయపడ్డారు. రైల్వే వంతెన పై ఆ శాఖ అధికారులను అప్రమత్తం చేసే చర్యలు చేపట్టాలని సీడ్ ఏ.పి చైర్మన్ సాడి శ్యామ్‌ప్రసాద్ కలెక్టర్‌ను విజ్ఞప్తి చేసారు. జిల్లా పరిషత్ ఛైర్‌పర్సన్ పిరియా విజయ, ఎమ్మెల్సీ నర్తు రామారావు, మున్సిపల్ ఛైర్‌పర్సన్ పిలక రాజలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

నేడు మండల సర్వసభ్య సమావేశం : ఎంపీడీఓ పట్నాయక్

విశాలాంధ్ర-వేపాడ : మండల కేంద్రమైన వేపాడ మండల పరిషత్ కార్యాలయంలో శుక్రవారం మండల పరిషత్ సర్వసభ్య సమావేశం నిర్వహించడం జరుగుతుందని మండల పరిషత్ అభివృద్ధి అధికారి సాయి కూర్మనాద్ పట్నాయక్ ఒక ప్రకటనలో తెలిపారు. శుక్రవారం ఉదయం 10:30 గంటలకు మండల పరిషత్ అధ్యక్షులు దొగ్గ సత్యవంతుడు (సతీష్) అధ్యక్షతన నిర్వహించబోయే ఈ మండల సమావేశానికి ఆయా గ్రామాల సర్పంచులు ఎంపీటీసీలతో పాటు అన్ని శాఖల అధికారులు హాజరు అవ్వాలని, అలాగే అధికారులందరూ పూర్తి సమాచారంతో రావాలని ఆయన కోరారు.

రాజా ఆర్ఎస్ఆర్ కె రంగారావు కళాశాల కు, ఉద్యోగ కల్పనకు ఆయన చేస్తున్న కృషికి ప్రశంసాపత్రం

విశాలాంధ్ర-బొబ్బిలి : రాజా కళాశాల డిగ్రీ మరియు పీజీ విద్యార్థులకు, ఉద్యోగ కల్పనలో భాగంగా కళాశాలలో అందిస్తున్న క్యాంపస్ రిక్రూట్మెంట్ ట్రైనింగ్ పని ఆర్ పీ ప్రోగ్రామ్ కుఆంధ్రప్రదేశ్ స్టేట్ స్కిల్ డెవలప్మెంట్నుండి ప్రశంసా పత్రాన్ని అందుకున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ చల్లా వీరేంద్ర కుమార్ విలేకరులకు తెలిపారు. తమ విద్యార్థులకు ఉద్యోగ కల్పన, పిజి సెట్లల్లో సీట్లను సంపాదించడానికి కావలసిన అన్ని వసతులను కళాశాలలో కల్పిస్తున్నామని, అదే విధముగా ఎన్ ఈ పి 2020 (నేషనల్ ఎడ్యుకేషన్ పాలసీ) కు అనుగుణముగా అన్ని విధాలుగా ఉన్నత స్థాయిలో నడిపోయించే విధముగా రాజా కళాశాలలో అన్ని అవకాశాలు ఉన్నట్లుగా ప్రిన్సిపాల్ తెలిపారు. విద్యార్థులకు సి ఆర్ టి ప్రోగ్రాం ను ఎంతో విలువలతో అందిస్తూ, కళాశాలలో అత్యధిక క్యాంపస్ ప్లేస్మెంట్స్ అవ్వడానికి నిరంతరము కృషి చేస్తున్న కళాశాల ట్రైనింగ్ మరియు ప్లేస్మెంట్ ఆఫీసర్ ఎన్. శరత్ కుమార్ ను ప్రిన్సిపాల్ మరియు కళాశాల చైర్మన్ ఆర్ వి సుజయ్ కృష్ణ రంగారావు , కరస్పాండెంట్ ఐ మురళీ కృష్ణా రావు తదితరులు అభినందనలు తెలిపారు..

వేసవిలో బోర్ల మరమ్మతులకు ప్రత్యేక చర్యలు : ఎంపీపి

విశాలాంధ్ర-వంగర : మండలంలో మంచి నీటిబోర్లు మరమ్మతులకు ప్రత్యేకంగా ఆటో సౌకర్యాన్ని ఏర్పాటును ఎంపీపి గురువారం నాడు ప్రారంభించారు. వేసవిని దృష్టిలో పెట్టుకొని ప్రతీ రోజూ మండలంలో గల రెండు గ్రామాల్లో బోర్లు మరమ్మతులు చేపట్టాలని అయన సంబంధిత అధికారులను, బోర్లు మెకానిక్ లకు ఆదేశాలు జారీచేశారు. మెట్ట మగ్గూరు వద్ద నున్నటు వంటి మంచి నీటిపథకం నుండి గ్రామాలకు మంచినీటి సరఫరా నిలిచిపోయిన సంగతి విదితమే. దీన్ని దృష్టిలో పెట్టుకొని ఎంపీపి సురేష్ ముఖర్జీ ప్రత్యేకంగా ఆటో,మండల నిధులతో బోర్ మెటీరియల్ ను ఏర్పాటు చేశారు. ఈ బోర్ సామానులు తో ప్రతి దినం కూడా ఏగ్రామంలో మంచి నీటి తీవ్రతను బట్టి ఆయా గ్రామాలకు ముందుగా బోర్లు కు అవసరం మైన సామగ్రిని అమర్చి మంచి నీటిఇబ్బందులు లేకుండా చుడాలని వారికి సూచించారు. మండలంలో ఇంటింటి కుళాయిలు కూడా చాలా గ్రామాల్లో నిలిచిపోయాయి.మంచి నీటి పథకం నుండి నీటి సరఫరా నిలచపోవడం వంటి వాటి వల్ల కొన్ని గ్రామాల్లో ఇబ్బందులున్న విషయం తెలిసిందే. మడ్డువలస డ్యాం లో నీరుంటే తప్ప,ఈ మంచినీటి పథకం నకు మంచినీటి సరఫరా కాదు.ఈ పథకం మీదను వంగర, రేగిడి మండలాల్లో వున్నటువంటి, ఈపథకం మీదనుఅధారు పడ్డ రెండు మండలాల్లో గల 24 గ్రామాలకు మంచినీటి సరఫరా గత నెలదినాలుగా నిలిచిపోయింది.అదుచేతను ప్రత్యేక మరమ్మతులు కార్యక్రమం వల్లనీటి ఎద్దడి ని నివారించటానికి, ప్రజలకు తాగు నీటి ఇబ్బందికి మండలంలో ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. చాలా గ్రామాల్లో మంచి నీటి బోర్లు, మరమ్మతులు లేకవ్యర్ధంగా పడిఉన్నాయి.

అట్టహాసంగా చిల్డ్రన్స్ సమ్మర్ క్యాంప్

విశాలాంధ్ర-మెంటాడ (గజపతినగరం): వేసవి సెలవులలో విద్యార్థిని విద్యార్థులు తమ భవిష్య త్తు ప్రణాళికలపై మంచి ప్రవర్తనతో కూడిన జీవన శైలి అలవర్చుకుని తల్లిదండ్రులకు సమాజానికి మంచి పేరు తీసుకురావాలనే ఉద్దేశంతో చిల్డ్రన్స్ సమ్మర్ క్యాంప్ ఏర్పాటు చేయడం జరిగినదని పాస్టర్ బండి నతానియేలు అన్నారు. ఆయన ఆధ్వర్యంలో గురువారం గజపతినగరం లో గల పంతెకొస్తు చర్చి ప్రాంగణంలో చిల్డ్రన్స్ సమ్మర్ క్యాంప్ అట్టహాసంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చిల్డ్రన్స్ అండ్ యూత్ డెవలప్మెంట్ ప్రోగ్రాం ద్వారా వివిధ గ్రామాలలో ఉన్న అనేకమంది యవ్వనస్తులను వారి జీవనశైలిలో గల మార్పులను మంచి చెడులను గ్రహించె విధముగా సేవా భారత్ సంస్థ నుండి అనేక విషయాలపై తర్ఫీదు ఇవ్వటానికి అనేకమంది దైవ సేవకులు రావడం జరిగిందని ఈ కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమానికి మెంటాడ గజపతినగరం రామభద్రపురం బొండపల్లి మండలాల నుండి సుమారు 250 మంది యవ్వనస్తులు రావడం జరిగిందని వారందరికీ ఈ సమ్మర్ క్యాంప్ ద్వారా ప్రశంస పత్రాలు ఇవ్వడం జరిగిందని సమాజ శ్రేయస్సు కొరకు యూత్ డెవలప్మెంట్ కొరకు ఎంతగానో సహకరిస్తున్న సేవా భారత్ సంస్థ వారిని అభినందించారు. ఈ కార్యక్రమంలో గజపతినగరం పంతెకోస్తు చర్చిపాస్టర్ బండి సాల్మన్ రాజు, సేవా భారత్ విజయనగరం కోఆర్డినేటర్ పాస్టర్ సుధీర్, పాస్టర్ సతీష్, పాస్టర్ రవీంద్ర, చిల్డ్రన్స్ అండ్ యూత్ తదితరులు పాల్గొన్నారు.

బీసీలకు రాజ్యాధికారంలో భాగం కల్పించాలి

జాతి బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు గదుల వెంకట్రావు డిమాండ్

విశాలాంధ్ర-విజయనగరంటౌన్ : గురువారం సంఘ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ , నేటి నుండి రాష్ట్రంలో 26 జిల్లాల్లో బీసీ నాయకులతో ఆర్ కృష్ణయ్య, రాష్ట్ర అధ్యక్షులు లాకా వెంగళరావు ఆధ్వర్యంలో బీసీ విస్తృతస్థాయి సమావేశం జరుగుతుందని తెలిపారు.ఈ సమావేశంలో రాష్ట్రంలో జిల్లాలో బీసీలను రాజ్యాధికారంలో తేవడానికి ముఖ్య ప్రణాళికలు తయారు చేయబడుతున్నాయన్నారు జిల్లాలో బీసీ నాయకులను బలోపేతం చేసి రాష్ట్ర రాజకీయాలలో తయారు చేయడానికి కేంద్ర రాష్ట్ర సంఘాలు ఆలోచన చేస్తాయని తెలిపారు. జిల్లాలో బీసీ సోదరులందరూ రాజమండ్రిలో జరిగిన విస్తృస్థాయి సమావేశానికి హాజరుకావాలని తెలియజేశారు కార్యక్రమంలో సంఘం ప్రధాన కార్యదర్శి ముడిలి నాగభూషణం, వర్కింగ్ ప్రెసిడెంట్స్ చోడి ఆదినారాయణ, మజ్జి అప్పారావు, కార్యదర్శి యస్ యస్ రెడ్డి, ఉపాధ్యక్షులు కిలంపల్లి ఆచారి, యువత నాయకులు పట్నాల వెంకటేష్ జిల్లా నాయకులు పాల్గొన్నారు.

సీతం కళాశాలలో ముగిసిన డాక్టర్ రెడ్డీస్ పారిశ్రామిక శిక్షణా తరగతులు

విశాలాంధ్ర-విజయనగరంటౌన్: స్థానిక గాజుల రేగ పరిధిలో గల సీతం కళాశాలలో డాక్టర్ రెడ్డిస్ పారిశ్రామిక సంస్థకు చెందిన విద్యార్థులకు 45 రోజులు పాటు శిక్షణా తరగతులు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మొత్తం 52 మంది విద్యార్థులకు రసాయనశాస్త్రం, అంకగణితం మరియు ఆంగ్లము కు సంబంధించిన పాఠ్యాంశాలను సీతం కళాశాల అధ్యాపకులు బోధించారు. ఈనెల ఆరవ తేదీన రెడ్డీస్ సంస్థ ఆధ్వర్యంలో శిక్షణ తీసుకున్న విద్యార్థులకు అర్హత పరీక్ష నిర్వహించి, పరీక్షలో అర్హత సాధించిన విద్యార్థులకు డాక్టర్ రెడ్డీస్ పరిశ్రమలో ఉద్యోగ అవకాశాలు కల్పిస్తారు.ఈ కార్యక్రమంలో శిక్షణ తీసుకున్న విద్యార్థులు మాట్లాడుతూ సీతం కళాశాలలో మేము శిక్షణ తీసుకోవడం చాలా ఆనందంగా ఉందని శిక్షణ బాగా జరిగిందని వారి యొక్క ఆనందాన్ని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సీతం కళాశాల డైరెక్టర్ డా॥ మజ్జి శశిభూషణ రావు మాట్లాడుతూ విద్యార్థులు బుద్ధి మీద ద్యాస ని ఏర్పారుచుకోవాలని,దాని వల్ల ప్రతి ఒక్కరు ఎంతో పురోగతిని సాధించగలరు అని పేర్కొన్నారు. శిక్షణ పొందిన విద్యార్థులు అందరూ ఉద్యోగావకాశాలు సాదించాలని ఆశాభావం వ్యక్తం చేసారు.కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్. డి. వి.రామ మూర్తి గారు మాట్లాడుతూ విద్యార్థులు శ్రద్ధతో ఏదైనా నేర్చుకుంటే దేనినైనా సాధిస్తారని తెలియజేసారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ సి. హెచ్.వెంకట లక్ష్మి, ఇంజనీరింగ్ మొదటి సంవత్సరం విభాగాధిపతి డాక్టర్ కె. శ్రీలత, శిక్షణ ప్లేస్‌మెంట్ అధికారి బి.కె.రావు ఇతర అధ్యాపకులు పాల్గొన్నారు.

దిశచట్టం, సైబర్ నేరాలపై అవగాహన



విశాలాంధ్ర-సీతానగరం: దిశచట్టం, సైబర్ నేరాలపై, ఆన్లైన్ మోసాలపై, పిల్లల ప్రవర్తన తదితరఅంశాలపై అవగాహన ఏర్పరుచుకొని తగుజాగ్రత్తలు తీసుకోవాలని స్థానిక పోలీస్ స్టేషను మహిళ హెడ్ కానిస్టేబుల్ లావణ్య, మహిళ కానిస్టేబుల్ పాతిమలు కోరారు.గురువారం స్థానిక హనుమాన్ కూడలి వద్ద రాష్ట్రీయ రహదారిపై మహిళలకు అవగాహన నిర్వహించారు. జిల్లాఎస్పీ ఆదేశాలు మేరకు అవగాహణ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు.మహిళలు దిశచట్టం గూర్చి అవగాహనతోపాటు మీరు వాడే సెల్ ఫోన్లో యాప్ అప్ లోడ్ చేసుకోవాలని కోరారు. చట్టాలపై అవగాహన పొందడం వల్ల కలిగే ఉపయోగాలు వివరించారు.